
Free
GOVERNMENT OF TELANGANA
జాబిలి - 1
తెలుగు వాచకం
ఒకటో తరగతి
(తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు)
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు
తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ
తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

పిల్లలూ!

కింది బొమ్మలు చూడండి. పాఠంలో అవి ఉన్నచోట సూచించిన విధంగా చేయండి.



**వినండి - మాట్లాడండి**

ఆలోచించి మాట్లాడాలి



**చదువండి**

చదువాలి. అర్థం చేసుకోవాలి. చెప్పాలి. రాయాలి.



**రాయండి**

చూసి రాయాలి లేదా సొంతంగా రాయాలి



**సృజనాత్మకత**

బొమ్మలు గీయాలి. రంగులు వేయాలి. వాటి గురించి రాయాలి.



**చదువు - ఆనందించు**

బొమ్మలు చూడాలి. కథను ఊహించాలి. కథను చదువాలి. కథను చెప్పాలి.

## బొమ్మలు చూడండి. కథ చెప్పండి.










SCERT TELANGANA

# జాబిలి - 1

## తెలుగు వాచకం (తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు)

## ఒకటో తరగతి

### సంపాదకమండలి

**శ్రీ సువర్ణ వినాయక్,**
కో-ఆర్డినేటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**డా॥ దహగాం సాంబమూర్తి,**
విశ్రాంత ప్రధానాచార్యుడు,
ఉపాధ్యాయవిద్యా కళాశాల, వరంగల్.

**ఆచార్య బన్న అయిలయ్య,**
తెలుగుశాఖ, కాకతీయ
విశ్వవిద్యాలయం, వరంగల్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,**
ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి,
ముఖ్యమంత్రి కార్యాలయం,
హైదరాబాద్, తెలంగాణ.

### విషయనిపుణులు

**డా॥ నన్నూరు ఉపేందర్ రెడ్డి,**
విశ్రాంత ఆచార్యుడు, సలహాదారు,
విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ,
హైదరాబాద్, తెలంగాణ.

**డా॥ ఎమ్. భూపాల్,**
బాలసాహితీవేత్త,
అంబర్ పేట,
హైదరాబాద్, తెలంగాణ.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**శ్రీ ఎస్. జగన్నాథ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ కె. కృష్ణమోహన్ రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2015*
*New Impressions 2016, 2017, 2018, 2019, 2020, 2021*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

ఎన్నో పోరాటాల ఫలితంగా  మనం కోరుకున్న తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఆవిర్భవించింది. మన రాష్ట్రంలో మన సంస్కృతితో కూడిన పాఠ్యపుస్తకాల ఆధారంగా మన పిల్లలు నేర్చుకోవాలి. మన సంస్కృతి, మన చరిత్ర, మన వైభవం, మన జీవితం గురించి పిల్లలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠాలను నిర్ణయించడానికి కమిటీని నియమించింది. కమిటీ సభ్యులు ప్రస్తుతం ఉన్న పాఠ్యపుస్తకాన్ని సమీక్షించి తెలంగాణ ముద్ర ఉండేలా వాచకాన్ని రూపొందించారు. తెలంగాణ రాష్ట్రంలో మన పిల్లల కోసం రూపొందిన తొలి వాచకం ఇది.

పిల్లలందరికీ జన్మతః భాషను నేర్చుకునే సామర్థ్యం ఉందని భాషాశాస్త్రవేత్తలు తమ పరిశోధనలద్వారా నిరూపించారు. తమ పరిసరాలలో అర్థవంతమైన సందర్భోచిత సన్నివేశాలలో పాల్గొనడం ద్వారా తమకున్న సామర్థ్యాన్ని వినియోగించుకుని పిల్లలు అందరూ భాషను అత్యంత సహజంగా, సులువుగా పొందుతున్నారు. ఏ భాషకయినా సంక్లిష్టమైన నియమాలు, కట్టుబాట్లు ఉంటాయి. పాఠశాలకు రాకముందే పిల్లలు భాషను ఎంతో సులువుగా గ్రహించి సందర్భోచితంగా వినియోగిస్తున్నారు. బడిలో చేరకముందే, భాషను వినియోగించే సామర్థ్యం కలిగిన పిల్లలు బడిలో చేరిన తర్వాత భాషాభ్యసనంలో ఆశించిన ప్రగతిని కనబరచాలి.

ఆశించిన విధంగా పిల్లలందరూ భాషాభివృద్ధి సాధించాలంటే, ఉపాధ్యాయులు అర్థవంతమైన సన్నివేశాలను కల్పించి సందర్భోచితంగా భాషను నేర్చుకునేలా చేయాలి. దానితోపాటు పిల్లలందరూ పాల్గొనేలా, భయరహితమైన, స్వేచ్ఛాపూరిత వాతావరణాన్ని కల్పించాలి. వివిధ రకాల సన్నివేశాలు, భాషావ్యవహార రూపాలు ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఇందుకు దోహదపడే అంశాలు పాఠ్యపుస్తకాల్లో చోటు చేసుకోవాలి.

జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం – 2005, ఆర్.టి.ఇ. 2009 కూడా ఈ అంశాలనే ప్రస్తావించాయి. వీటి ఆధారంగా రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నూతన తెలుగు వాచకాన్ని రూపొందించారు. ఈ వాచకాలను పదపద్ధతిలో, ఆకర్షణీయ చిత్రాలతో ఆసక్తిని, ఆలోచనలు రేకెత్తించే విధంగా అర్థవంతమైన కృత్యాలతో రూపొందించారు. ప్రతీ పాఠ్యాంశం ఒక సన్నివేశ చిత్రంతో మొదలవుతుంది. దీన్ని అనుసరించి ఒక అభినయ గేయం/ కథ / పాట ఉన్నది. పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడడానికి, పదాలు – అక్షరాలు గుర్తించి చదువడానికి, రాయడానికి తగిన అభ్యాసాలు ఉన్నాయి. గేయపంక్తులు పొడిగించడం, బొమ్మలు గీయడం, రంగులు వేయడం, వంటి సృజనాత్మక కృత్యాలు ఉన్నాయి. వివిధ నేపథ్యాలున్న పిల్లలు స్వేచ్ఛగా తమ భాషలోనే మాట్లాడేలా ప్రోత్సహిస్తూ, తెలుగు భాషపై పట్టు సాధించేలా చూడాలి.

నూతన దిశగా పాఠ్యపుస్తకాలను రూపొందించే క్రమంలో ఇది ఒక తొలి అడుగు. పాఠ్యపుస్తక వినియోగాన్ని గురించి ఉపాధ్యాయులకు సూచనలు కూడా చేర్చాం. వీటిని అమలుపరచాలి. తద్వారా పిల్లలందరూ వినడం, ఆలోచించి మాట్లాడడం, ధారాళంగా చదువడం, అర్థంచేసుకుని సొంతమాటల్లో చెప్పడం, రాయడం, సృజనాత్మకత వంటి భాషాసామర్థ్యాలు సాధించేలా చూడాలి. ఇందుకోసం పాఠ్యపుస్తకంతోపాటు పాఠశాల గ్రంథాలయ పుస్తకాలు, అదనపు పఠనసామగ్రిని కూడా వినియోగించాలి.

పాఠ్య పుస్తక రూపకల్పనకు సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, గౌరవనీయులు **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు** గారికి, పాఠశాల విద్యాశాఖ మంత్రి **శ్రీ కడియం శ్రీహరి** గారికి, విద్యాశాఖ పూర్వ మంత్రి వర్యులు **శ్రీ జగదీశ్ రెడ్డి** గారికి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి **శ్రీమతి రంజీవ్.ఆర్. ఆచార్య** గారికి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు **శ్రీ టి.చిరంజీవులు** గారికి, ప్రభుత్వ సలహాదారు **డా॥ కె.వి.రమణాచారి** గారికి ప్రత్యేక ధన్యవాదాలు. దీని రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విషయ నిపుణులు, కమిటీ సభ్యులు, చిత్రకారులకు, (డి.టి.పి.) లే–అవుట్ చేసిన వారికి, పాఠ్య ప్రణాళికా విభాగ సభ్యులకు అభినందనలు.

తెలంగాణలో వస్తున్న తొలి వాచకం కాబట్టి విజ్ఞులు, విద్యావేత్తలు తమ సలహాలు సూచనలు ఎస్.సి. ఇ. ఆర్.టి.కి అందజేయవచ్చు. వీటిని పరిశీలించి మలి ముద్రణలో తగిన చర్యలు చేపడుతారు. ఈ వాచకం పిల్లలలో భాషా సామర్థ్యాలను పెంపొందించుటకు తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 31/01/2015 — సంచాలకులు

స్థలం : హైదరాబాద్. — రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# ఉపాధ్యాయులకు సూచనలు

- పిల్లలు వినడం, ఆలోచించి మాట్లాడడం, ధారాళంగా చదువడం, అర్థంచేసుకొని సొంతమాటల్లో చెప్పడం, భావాన్ని గ్రహించడం, స్వీయరచన, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి సామర్థ్యాలను సాధించడానికి వీలుగా తెలుగు పాఠ్యపుస్తకాలు రూపొందించారు.
- ఈ పాఠ్యపుస్తకాన్ని 160 పని దినాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు. సగటున ఒక పాఠానికి 6 పీరియడ్లు అవసరమైతవి.
- పాఠంలోని చిత్రం గురించి మాట్లాడించడం, అభినయ గేయాన్ని చెప్పడం, అభినయం చేయించడం, దాంట్లోని వాక్యాలు, కీలకపదాన్ని గుర్తింపచేయడం వంటి అంశాలకు 2 పీరియడ్లు వినియోగించుకోవాలి.
- మిగతా 4 పీరియడ్లను వినడం, మాట్లాడటం, ధారాళంగా చదువడం, రాయడం, సృజనాత్మకతకు చెందిన అభ్యాసాలను పిల్లలతో చేయించడానికి వినియోగించుకోవాలి. వీటిలో వినడం – మాట్లాడడానికి 1 పీరియడ్, చదువడానికి 1 పీరియడ్, రాయడానికి 1 పీరియడ్, సృజనాత్మకతకు 1 పీరియడ్‌ను వినియోగించుకోవాలి.
- 1 పీరియడ్ అనగా 90 నిమిషాలు. దీంట్లో మొదటి 45 నిమిషాలు నల్లబల్ల, వర్ణమాల, గుణింతాల చార్టు ఉపయోగించి పిల్లలకు పూర్తి తరగతిలో అవగాహన కల్పించాలి. రెండవ 45 నిమిషాలలో పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలు పిల్లలు సొంతంగా రాసేలా చూడాలి. వీటిని సరిదిద్దాలి.
- ప్రతి పాఠం చిత్రంతో కూడిన సన్నివేశంతో, గేయం, కథలతో ప్రారంభమైతుంది.
- పాఠాన్ని ప్రారంభించే ముందు చిత్రం ఆధారంగా పిల్లల చేత మాట్లాడించాలి. ఆలోచింపచేసే ప్రశ్నలు అడగాలి.
- ఆ తర్వాత పాఠాన్ని బోధించాలి. గేయాలు చెప్పడానికి ముందుగానే గేయాన్ని చార్టుమీద లేదా బోర్డు మీద రాయాలి. ఉపాధ్యాయులు చదివి వినిపించాలి. పిల్లల చేత పలికించాలి. అభినయంతో పాడేలా అభ్యాసం కల్పించాలి.
- గేయంలోని పాదాలు గుర్తింపచేయాలి. తరువాత పదాలు గుర్తింపచేయాలి. అక్షరాలు గుర్తింపచేయాలి.
- పాఠంలోని కీలక పదంలో ఉన్న అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టులలో గుర్తింపజేయాలి.
- పాఠం ద్వారా నేర్చుకొన్న అక్షరాలు, ఇంతకుముందు నేర్చుకొన్న అక్షరాలతో కలిపి పద నిర్మాణం చేయించాలి. పిల్లలతో పద్యాలు చెప్పించాలి. వాటిని నల్లబల్లపై రాయాలి. వాటిని పిల్లలతో చదివించాలి. రాయించాలి.
- తెలుగు పాఠ్యపుస్తకంతో పాటు తప్పనిసరిగా పిల్లల వద్ద ఒక నోటు పుస్తకం కూడా ఉండాలి. ప్రతిరోజు పిల్లల చేత పదాలు రాయించాలి. ఉక్తలేఖనం చెప్పాలి. పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను పిల్లలు సొంతంగా బడిలోనే రాసేలా చూడాలి. ఎట్లా రాయాలో నల్లబల్లమీద గీతలుగీసి గీతల మధ్యలో ఉపాధ్యాయులు రాసి చూపాలి.
- ఈ పాఠ్యపుస్తకం పదపద్ధతిలో రూపొందించినందువల్ల దృశ్యంతో కూడిన పదాలకు సంబంధించిన పాఠాలు ఉంటాయి. కాబట్టి వర్ణమాల లేదా గుణింతాలు, ఒత్తులను క్రమంలో పరిచయం చేయలేదు. సందర్భోచితంగా అర్థవంతమైన ప్రక్రియ ద్వారా పరిచయం చేశారు. అయితే చివరకు క్రమాన్ని పరిచయం చేశారు.
- పాఠ్యపుస్తకం ద్వారా వీలైనన్ని ఎక్కువ పదాలు పరిచయం చేయడానికి బదులు నిత్యజీవితంలో వినియోగించే పదాలు ఆధారంగా చదువడం, రాయడం కోసం అభ్యాసాలు ఉన్నవి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదజాల నిర్మాణం చేసేలా, వినియోగించేలా అభ్యాసాలు ఉన్నవి.
- ఒకటో తరగతి పూర్తయ్యేసరికి పిల్లలు సరళపదాలు, గుణింతపదాలు చదువడం, రాయడం చేయగలగాలి. వీటి లక్ష్య సాధనకు ప్రణాళికబద్ధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- వాచకం ప్రారంభంలో బొమ్మలతో పాఠాలు ఉన్నవి. ఇవి పిల్లలను బడికి సంసిద్ధపరిచే పాఠాలు అంటే బడివాతావరణానికి అలవాటుపడేలా చేయడానికి, మాట్లాడించడానికి ఉద్దేశించినవి. కాబట్టి పూర్తి తరగతిలో బొమ్మలు చూపి పిల్లలతో మాట్లాడించాలి. బొమ్మల ఆధారంగా ప్రశ్నలడుగుతు పిల్లలతో మాట్లాడించాలి. 14, 15వ పేజీలలోని చిన్నబొమ్మలను అంతకుముందు పాఠాలలో గుర్తింపచేయాలి.
- ఫ్లాష్ కార్డులు, డామినో కార్డులు, బింగోకార్డులు వంటివి ఉపయోగించి చిత్రాలతో పాటు పదాలు గుర్తించేలా అభ్యాసం కల్పించాలి.
- పాఠశాలలకు సరఫరా చేసిన బాలసాహిత్యం, వాన చినుకులు, కథావాచకాలు, కథల కార్డుల వంటి వాటిని అదనపు పఠన సామాగ్రిగా వినియోగించాలి.
- సిలబస్ పూర్తి కావడమంటే పాఠాలు పూర్తి చేయడం మాత్రమే కాదు. పాఠం ఆధారంగా సామర్థ్యాలను సాధించడం కాబట్టి యాంత్రికంగా పాఠాలు పూర్తి చేయడం కన్న సామర్థ్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలి.



SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**పసుల ప్రతాప్,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా., గిమ్మ, జైనత్, ఆదిలాబాద్.

**బెజ్జారపు వినోద్‌కుమార్,** ఎస్.ఏ.,
జి.ప.ఉ.పా. గాగిల్లాపూర్, బెజ్జంకి, కరీంనగర్.

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
ప్ర.ప్రా.పా. తిరుమలగిరి, హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా. చెన్నూరు, ఆదిలాబాద్.

**కళాశికం ఉపేందర్ రావు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. పీర్యా తండా, తుర్కపల్లి, నల్లగొండ.

**వేముగంటి మురళీకృష్ణమాచారి,**
భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా. కొల్లూరు, మెదక్.

**పురిమళ్ల సునంద,** ఉపాధ్యాయిని,
ప్రా.ఉ.పా. లక్ష్మీపురం, ముదిగొండ, ఖమ్మం.

**పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని,
భారతీయ విద్యాభవన్, జూబ్లీహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**కోండ్రు ఉదయ్ కుమార్,** ఉపాధ్యాయుడు,
ప్ర.ప్రా.పా. సబ్జీమండి-2, ఆసిఫ్‌నగర్-1, హైదరాబాద్.

**కోట వెంకటేశ్వర్లు,** ఉపాధ్యాయుడు,
ప్రా.పా. తిరుమలాయపల్లి, రాయపర్తి, వరంగల్.

**ఊరడిగాళ్ళ బుగ్గమ్మ,** భాషోపాధ్యాయిని,
మం.ప.ప్రా.ఉ.పా. భీమారం, ఫరూఖ్‌నగర్,
మహబూబ్‌నగర్.

## చిత్రాలు

**శ్రీ కూరెళ్ల శ్రీనివాస్,**
ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు,
నల్లగొండ జిల్లా.

**బి. కిషోర్ కుమార్,**
ఉపాధ్యాయుడు, యు.పి.యస్., ఊట్కూర్,
నిడ్మనూరు (మం), నల్లగొండ జిల్లా.

**కూరెళ్ళ రాఘవాచారి,**
డ్రాయింగ్ టీచర్, జి.ప.ఉ.పా., నక్రేకల్,
నల్లగొండ జిల్లా.

**టి.వి.రామకిషన్,**
డ్రాయింగ్ టీచర్, జి.ప.ఉ.పా., దుద్దెడ,
మెదక్ జిల్లా.

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# పాఠ్యపుస్తక సమీక్ష మరియు అభివృద్ధి కమిటి సభ్యులు

## విశ్వవిద్యాలయ స్థాయి

**ఆచార్య రవ్వా శ్రీహరి,** పూర్వ ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
**ఆచార్య ఎన్. గోపి,** పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య,** విశ్రాంత ఆచార్యుడు, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**ఆచార్య ఎస్. వి. రామారావు,** విశ్రాంత ఆచార్యుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ ఎన్. రజని,** తెలుగు విభాగాధిపతి, డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్ జిల్లా.

## విద్యావేత్తలు, విషయనిపుణులు

**డా॥ చుక్కా రామయ్య,** విద్యావేత్త, హైదరాబాద్.
**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయ విద్యా కళాశాల వరంగల్.
**డా॥ నందిని సిధారెడ్డి,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధిపేట, మెదక్ జిల్లా.
**డా॥ నలిమెల భాస్కర్,** విశ్రాంత ఉపన్యాసకుడు, ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల, కరీంనగర్ జిల్లా.
**డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చండూరు, నల్లగొండ జిల్లా.
**డా॥ ముదిగంటి సుజాతారెడ్డి,** విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్.బి.వి.ఆర్.ఆర్. కళాశాల, హైదరాబాద్.
**శ్రీ వేణు సంకోజు,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ జిల్లా.
**శ్రీ సంగిశెట్టి శ్రీనివాస్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జోగిపేట, మెదక్ జిల్లా.
**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.
**డా॥ ఎన్. ఉపేందర్ రెడ్డి,** సలహాదారు, విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీ కె. కృష్ణమోహన్ రావు,** ప్రొఫెసర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీమతి దీపిక,** ఉపన్యాసకురాలు, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీ సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీ కె.రాజేందర్ రెడ్డి,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**శ్రీ తల్లావఝల మహేశ్‌బాబు,** ఉపన్యాసకుడు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ, నిజామాబాద్ జిల్లా.

## క్షేత్ర స్థాయి

**శ్రీ పల్లెర్ల రామమోహన రావు,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.
**శ్రీ వి. చెన్నయ్య,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., జగద్గిరి నగర్, రంగారెడ్డి జిల్లా.
**శ్రీ వొజ్జల శరత్‌బాబు,** భాషోపాధ్యాయుడు, ప్ర.ఉ.పా., సీతాఫల్‌మండి, హైదరాబాద్.
**శ్రీ అవుసుల భానుప్రకాశ్,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పా., లోనికలాన్, మెదక్ జిల్లా.
**శ్రీ కందాడై రంగరాజు,** ఎస్.ఎ. (తెలుగు), జి.ప.ఉ.పాఠశాల, రంగాపురం, రంగారెడ్డి జిల్లా.
**శ్రీ ఎల్.ఎం.ప్రసాద్,** భాషోపాధ్యాయుడు, ప్ర.ఉ.పా., హిమాయత్‌నగర్, సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.
**శ్రీమతి పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని, భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల, జూబ్లిహిల్స్, హైదరాబాద్.



SCERT TELANGANA

## ఆశించిన అభ్యసన ఫలితాలు

# తెలుగు

1వ తరగతి

### విద్యార్థులు ఇవన్నీ నేర్చుకుంటారు....

- పరిచితమైన విషయాలు, కథలు,గేయాలు, సన్నివేశాలు విని అర్థం చేసుకుంటారు. తిరిగి చెప్పగలుగుతారు.
- భాషలోని ధ్వనులు, పదాలతో ఆడుతూ, పాడుతూ ఆనందించగలరు. ఉదా: ప్రాసపదాలు
- లిఖిత అంశాలపై ఆసక్తి కనబరుస్తారు. వాటి గురించి మాట్లాడుతారు. ఉదా: మధ్యాహ్నభోజన మెను, తమ పేర్ల చార్టు, తనకు నచ్చిన శీర్షికలు.
- పదానికి తగిన చిత్రాన్ని గుర్తిస్తారు. ఉదా: తబల, వల, గద.
- తాము గీసిన బొమ్మలకు పేర్లు పెడతారు. ఉదా: పతంగి, తబల
- వర్ణమాలలోని అక్షర రూపాలను ధ్వనులను బట్టి గుర్తిస్తారు. ఉదా: అ, ఆ, క, చ, మ, య.
- చిత్రాలు, చిత్ర కథల క్రమాన్ని అనుసరించి అందులోని కథను, సంఘటనను అర్థం చేసుకొంటారు, ప్రశంసిస్తారు. ఉదా: చిత్ర కథలు
- తమ స్థాయిని అనుసరించి తమ మనసులోని భావాలను చిత్రాలు, రేఖలు, అక్షర రూపాలు లేదా తమ సొంత పదజాలంలో రాస్తారు.
- వాక్యంలోని, గేయంలోని పదాలు అక్షరాలను, గుర్తిస్తారు.
- చూసిన, విన్న, చదివిన విషయాల గురించి తన ఇంటి / పాఠశాల భాషలో మాట్లాడుతారు. ప్రశ్నిస్తారు. దైనందిన జీవితానికి అన్వయించుకుంటారు.
- చదువుతున్న దానిని అర్థం చేసుకోవడానికి రకరకాల పద్ధతులు వినియోగిస్తారు. అనగా అక్షరాలకు ధ్వనులకు మధ్య సంబంధం ఉపయోగిస్తూ, బొమ్మలను, గ్రాఫిక్స్‌ను చూసి ఊహించడం పదాలను గుర్తించడం, పూర్వ అనుభవాల ద్వారా ఊహించడం మొ॥నవి. ఉదా: కథావాచకాలు, వానచినుకులు
- పాఠ్య పుస్తకాలు లేదా గ్రంథాలయ పుస్తకాల నుండి తమకు నచ్చిన అంశాన్ని / విషయాన్నిఎన్నుకొని చదువడానికి ప్రయత్నిస్తారు.



విద్య మా హక్కు
సర్వశిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

పాఠశాల విద్యా శాఖ, తెలంగాణ ప్రభుత్వం

एन सी ई आर टी
NCERT

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## విషయ సూచిక


| క్ర.సం. | పాఠం | నేర్చుకోవాల్సినవి | మాసం | పుట |
|---|---|---|---|---|
| | సంసిద్ధత పాఠాలు | స్వేచ్ఛగా మాట్లాడడం | జూన్ | 2 |
| 1. | తబల | త, బ, ల | జూలై | 16 |
| 2. | కంజర | క, జ, ర, ం | జూలై | 21 |
| 3. | ఆట | ఆ, ట | జూలై | 26 |
| 4. | ఉంగరం | ఉ, గ | జూలై | 32 |
| 5. | శనగ | శ, న | ఆగష్టు | 37 |
| 6. | అనప | అ, ప | ఆగష్టు | 42 |
| 7. | సవరం | స, వ | ఆగష్టు | 47 |
| 8. | ఊడ | ఊ, డ | ఆగష్టు | 52 |
| 9. | దండ | ద | సెప్టెంబర్ | 57 |
| 10. | ఈత | ఈ | సెప్టెంబర్ | 62 |
| 11. | మంచం | మ, చ | అక్టోబర్ | 67 |
| 12. | ఒడ | ఒ, ఓ, ఔ | అక్టోబర్ | 72 |
| 13. | కాకరకాయ | య, ా | నవంబర్ | 76 |
| 14. | గీతల అంగి | ి, ీ | నవంబర్ | 81 |
| 15. | మూకుడు | ు, ూ | నవంబర్ | 86 |
| 16. | ఇటుక | ఇ | నవంబర్ | 91 |
| 17. | ఎలుక – ఏనుగు | ఎ, ఏ, ఐ | డిసెంబర్ | 96 |
| 18. | తేనెటీగ | ె, ే | డిసెంబర్ | 101 |
| 19. | కొంగసోపతి | ొ, ో | డిసెంబర్ | 106 |
| 20. | మైదాకు | ై, ౌ | జనవరి | 112 |
| 21. | సింహం–జింక | ణ, ళ, హ | జనవరి | 117 |
| ✶ | కావాలి – కావాలి | చదువు – ఆనందించు | | 122 |
| 22. | పాఠశాల | ఖ, ఛ, ఠ, ఢ | ఫిబ్రవరి | 123 |
| 23. | ఝషం | ఘ, ఝ, ఋ, ష, ృ | ఫిబ్రవరి | 128 |
| 24. | రథం | థ, ధ, ఫ, భ | ఫిబ్రవరి | 133 |
| ✶ | చీమ – పడవ | చదువు – ఆనందించు | | 138 |
| 25. | పొదుపు కథలు | క్ష | ఫిబ్రవరి | 139 |


SCERT TELANGANA

# సంసిద్ధత పాఠం-1

## సహాయం

బొమ్మలు చూసి కథ చెప్పండి.







తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22


Raja


Raja

## సంసిద్ధత పాఠం-2

# ఉపాయం

బొమ్మలు చూసి కథ చెప్పండి.





SCERT TELANGANA





SCERT TELANGANA



# పనిచేద్దాం






ఆడుకుందాం

# ఈతకొడుదాం



SCERT TELANGANA



# బడికిపోదాం



© SCERT TELANGANA



కింది బొమ్మలు చూడండి. ఇంతకు ముందు బొమ్మల్లో ఇవి ఎక్కడ ఉన్నవో వెతకండి.

తబల



కంజర



ఆట





ఉంగరం

శనగ



అనప





సవరం

ఊడ



దండ



ఈత



మంచం



ఓడ



SCERT TELANGANA

ఈ బొమ్మల గురించి మాట్లాడండి.





































SCERT TELANGANA



# 1. తబల (త, బ, ల)

తకధినతోం – తకధినతోం
చప్పుడు చేసే తబల
తరికిటతోం తరికిటతోం
తాళం వేసే తబల
ధం ధం ధం ధం
ధం ధం అంటూ
దరువులు వేసే తబల

ఆటకు తబల
పాటకు తబల
దేవుని గుడిలో
భజనకు తబల

తకధినతోం తకధినతోం
చప్పుడు చేసే తబల



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠంలోని బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారు?

ఇ) మీకు తెలిసిన వాద్యాల పేర్లు చెప్పండి. మీకు ఏ వాద్యమంటే ఇష్టం?

ఈ) తబలను ఎప్పుడెప్పుడు వాయిస్తారు?

ఉ) కొన్ని వాద్యాల ధ్వనులను అనుకరణ (మిమిక్రి) చేయండి.



# II చదువండి



అ) గేయంలో కింది వాక్యాలు ఎక్కడ ఉన్నవో చూపండి. వాటికింద గీత గీయండి.

తకధినతోం - తకధినతోం

చప్పుడు చేసే తబల

తాళం వేసే తబల

ఆ) గేయంలో "తబల" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాల్లో "తబల" పదాన్ని గుర్తించి గీత గీయండి.

1) బాబు తబలతో వచ్చిండు.

2) బాబు తబల వాయించిండు.

3) తబల ఢం ఢం అని మోగింది.

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



తబల




ఉ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలు చెప్పండి.

| త | బ | ల |
|---|---|---|
| 1 | 2 | 3 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 3 అక్షరాలు కలిపి చదువండి.

3, 1 అక్షరాలు కలిపి చదువండి.

1, 3 – 1, 3 అక్షరాలు కలిపి చదువండి.

3, 2 – 3, 2 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది బొమ్మల పేర్లు చెప్పండి. వీటి పేర్లలో త, బ, ల అక్షరాలలో ఏది ఎక్కువ సార్లు వస్తుందో చెప్పండి?









SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఎ) త - బ - ల అక్షరాలతో వచ్చే పదాలు చదవండి. మరికొన్ని చెప్పండి.

తల

తబల

లత

తలతల

లబలబ

బలబల

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదవండి.

| త | ల |
|---|---|

| త | బ | ల |
|---|---|---|

SCERT TELANGANA

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

తల    తబల    లబలబ

## IV సృజనాత్మకత



కింది బొమ్మను చూడండి. మీరూ గీయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 2. కంజర (క, జ, ర, ం)



జజ్జనకరి జనారే
కంజరనే బజారే
గజ్జెల కంజరతో
దరువులెన్నో వేయరే
కంజరనే కొట్టరే
పాటలెన్నో పాడరే
కంజరతో పాటలకు
ఆటలెన్నో ఆడరే
ఆటలతో పాటలతో
ఆనందం పొందరే

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠంలోని బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారు?



ఇ) పాటలంటే మీకిష్టమేనా? మీకు వచ్చిన పాట పాడండి.

ఈ) కంజరను మీరెప్పుడైనా చూశారా? దానితో ఏం చేస్తారో చెప్పండి.

ఉ) పాటలు పాడుకుంటూ ఆడే ఆటలు ఏమి ఉంటాయో చెప్పండి.

# II చదువండి

అ) గేయంలో కింది వాక్యాలు గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1. జజ్జనకరి జనారే.
2. కంజరనే బజారే.
3. కంజరనే కొట్టరే.

ఆ) గేయంలోని "కంజర" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాలలో 'కంజర'ను గుర్తించండి. దాని కింద గీత గీయండి.

1. పిల్లలు కంజర నేర్చుకుంటున్నారు.
2. గాయకుడు కంజర వాయిస్తూ పాడుతున్నాడు.
3. కంజర పాటకు పిల్లలు నాట్యం చేస్తున్నారు.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



కంజర

కంజర

| | | |
|---|---|---|
| కం | జ | ర |

| | | |
|---|---|---|
| కం | జ | ర |

ఉ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| | | |
|---|---|---|
| కం | జ | ర |
| 1 | 2 | 3 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

3, 1 అక్షరాలు కలిపి చదువండి.

2, 3 అక్షరాలు కలిపి చదువండి.

2, 3 - 2, 3 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది అక్షరాలకు 'ం' చేర్చి చదువండి, రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| త | బ | ల | క | జ | ర |
| ఉదా: తం | | | | | |

ఎ) కింది పదాలు చదువండి.

| | | |
|---|---|---|
| తల | తబల | జలజల |
| లత | కంజర | లకలక |
| కల | బంజర | జరజర |
| కంత | జలజ | బరబర |

SCERT TELANGANA

ఏ) కింది బొమ్మలకు సరైన పదాలను జతపరచండి.



తబల



తల



కంజర

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| బం క | ర జ తం |
|---|---|
| బం క | ర జ తం |
| బం క | ర జ తం |
| బం క | ర జ తం |

SCERT TELANGANA

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

కలం తబల కంజర జలజల

ఇ) త, బ, ల, క, జ, ర, ం అక్షరాలతో వచ్చే కొత్త పదాలు రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
| --- | --- | --- |
| | | |

## IV సృజనాత్మకత



కింది బొమ్మను చూడండి. గీయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



# 3. ఆట (ఆ, ట)



ఏ ఆట నీకిష్టం చెల్లెలా?
ఏ ఆట నీకిష్టం తమ్ముడా?

గురిపెట్టి కొట్టేటి
గోటీల ఆటనా?
గవ్వలతొ ఆడేటి
పచ్చీసు ఆటనా?
పెంకాసు ఏసేటి
తొక్కుడూ బిళ్లనా?
॥ ఏ ఆట ॥

గుండ్రంగ తిరిగేటి
బొంగరం ఆటనా?
కట్టెతో కొట్టేటి
చిర్రగోనె ఆటనా?
చేతులతొ చప్పట్ల
చెమ్మ చెక్క ఆటనా?
॥ ఏ ఆట ॥

ఆటలన్నీ ఇష్టమే ఓ అక్క!
ఆటలన్నీ ఆడుదాం ఓ తమ్మి!

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. పిల్లలేం చేస్తున్నారో చెప్పండి.



ఇ) మీరు ఆడుకునే ఆటలు ఏవి? మీకు ఏ ఆట అంటే ఇష్టమో చెప్పండి.

ఈ) మీకు తెలిసిన ఒక ఆట ఎట్లా ఆడుతారో చెప్పండి.

## II చదువండి



అ) గేయంలో కింది వాక్యాలు గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1. ఏ ఆట నీకిష్టం చెల్లెలా?
2. బొంగరం ఆటనా?
3. ఆటలన్నీ ఇష్టమే ఓ అక్క!

ఆ) గేయంలో 'ఆట' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాలలో 'ఆట' పదానికి '◯' చుట్టండి.

1. పిల్లలు క్రికెట్ ఆట ఆడుతున్నారు.
2. పాప తాడుతో ఆట ఆడుతున్నది.
3. రహీం బంతితో ఆట ఆడుతున్నాడు.





SCERT TELANGANA

ఈ) కింది బొమ్మ చూడండి. పదం చదువండి. అక్షరాలు చదువండి.




ఆట

| ఆ | ట |
|---|---|

| ఆ | ట |
|---|---|

ఉ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి. అడిగిన అక్షరాలు చూడండి. చదువండి.

| త | బ | ల | కం | జ | ర | ఆ | ట |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |

7వ అక్షరం ఏమిటి? 1, 3 అక్షరాలు కలిపి చదువండి.

8వ అక్షరం ఏమిటి? 5, 1 అక్షరాలు కలిపి చదువండి.

1వ అక్షరం ఏమిటి? 4, 8, 4 అక్షరాలు కలిపి చదువండి.

3వ అక్షరం ఏమిటి? 5, 3, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు చదువండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| తల | కరం | లత | కంత | జలజల | కటకట | జత | కంజర |
| బలం | తరం | ఆట | బకం | కరకర | లబలబ | తంట | తబల |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఎ) కింది బొమ్మను తగిన అక్షరంతో జతపరచండి.

| | |
|---|---|
|  | క |
|  | ల |
|  | జ |
|  | ట |
|  | బ |
|  | రం |
|  | ఆ |
|  | త |

SCERT TELANGANA

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆ | ట | ల | త | ఆ | ట |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఆట కంటకం కటకట

SCERT TELANGANA

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

## IV సృజనాత్మకత



అ) గేయాన్ని పాడండి. పాడిగించండి.



చింత గింజలతో ఆడేటి

______________________

కండ్లకు గంతలు గట్టి

______________________

ఆ) కింది బొమ్మ చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



# 4. ఉంగరం (ఉ, గ)



రంగు రంగుల ఉంగరం
రతనాల ఉంగరం
ఎములాడ జాతరలో
దొరికేటి ఉంగరం
జాతరలో మా తాత
కొనిచ్చిన ఉంగరం
మా దోస్తులందరికి
నచ్చినా ఉంగరం
చూపుడు వేలు మీద
చుక్కసుంటి ఉంగరం
ఎర్రెర్ర ఉంగరం
ఎములాడ ఉంగరం

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మలో ఏమేం కనిపిస్తున్నవి? వాటి గురించి చెప్పండి.

ఇ) జాతరలో ఉంగరాలు కాకుండా ఇంకా ఏమేం దొరుకుతవి?

ఈ) చేతివేళ్ళకి ఉంగరాలు పెట్టుకుంటారు గదా! అట్లాగే మెడలో ఏ నగలు పెట్టుకుంటారు?



## II చదువండి

అ) కింది వాక్యాలు గేయంలో గుర్తించి వాటి కింద గీత గీయండి.

1. రంగు రంగుల ఉంగరం
2. నచ్చినా ఉంగరం
3. ఎర్రెర్ర ఉంగరం
4. ఎములాడ ఉంగరం

ఆ) గేయంలో "ఉంగరం" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాల్లో "ఉంగరం" పదానికి '◯' చుట్టండి.

1. పాప వేలికి ఉంగరం ఉన్నది.
2. పెండ్లికూతురు వేలికి ఉంగరం ఉన్నది.
3. పెట్టెలో ఉంగరం ఉన్నది.



SCERT TELANGANA

ఈ) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



ఉంగరం

ఉంగరం

| ఉం | గ | రం |
|---|---|---|

| ఉం | గ | రం |
|---|---|---|

ఉ) కింది అక్షరాలు చదువండి.

| ల | త | ఉం | గ | రం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

3వ అక్షరం ఏమిటి?

4వ అక్షరం ఏమిటి?

5వ అక్షరం ఏమిటి?

2, 5 అక్షరాలు కలిపి చదువండి.

4, 5 అక్షరాలు కలిపి చదువండి.

2, 4, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది ఖాళీలలో అవసరమైన చోట రం, గం, జం చేర్చి రాయండి. ఆ పదాలు చదువండి.

| | | |
|---|---|---|
| 1. త ______ | 5. బల ______ | 9. ______ గం |
| 2. క ______ | 6. తరం ______ | 10. ______ ప |
| 3. ఉంగ ______ | 7. గ ______ | 11. ______ ట |
| 4. తగ ______ | 8. ఉర ______ | 12. ______ గ |

ఎ) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| బంక | గతం | రజతం | కటకట |
| గజం | గరం | ఉంగరం | గజగజ |
| తలం | ఆగం | బంజర | లబలబ |
| బలం | జరం | ఉరగం | గబగబ |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| గ | రం |
|---|---|
| గ | రం |
| గ | రం |
| గ | రం |
| గ | రం |

| ఉం | గ | రం |
|---|---|---|
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |
| ఉం | గ | రం |

| ర | జ | తం |
|---|---|---|
| ర | జ | తం |
| ర | జ | తం |
| ర | జ | తం |
| ర | జ | తం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఉంగరం బలగం ఆటంకం

..............................................................

..............................................................

..............................................................

ఇ) కింది అక్షరాలు కలిపి చదువండి. రాయండి.

గ — తం ________
గ — రం ________
గ — జం ________

జ — త ________
జ — లగ ________
జ — లజ ________

బ — లం ________
బ — కం ________
బ — లగం ________

ర — కం ________
ర — జతం ________
ర — జం ________

SCERT TELANGANA

ఈ) వాక్యాలలోని బొమ్మలపేర్లు చెప్పండి. గీతల మధ్య బొమ్మ పేరు అందంగా రాయండి.

1. తాత వేలికి  ఉంది.

తాత వేలికి .......................... ఉంది.

2. గుడి  మోగింది.

గుడి .......................... మోగింది.



3.  అనగా శిరస్సు.

.......................... అనగా శిరస్సు.

ఉ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| త | బ | ల |
| కం | జ | ర |
| ఉం | గ | రం |

1. బకం
2. ..........................
3. ..........................
4. ..........................
5. ..........................
6. ..........................
7. ..........................
8. ..........................
9. ..........................
10. ..........................

## IV సృజనాత్మకత



కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేసి దాని పేరు రాయండి.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 5. శనగ (శ, న)



ముద్దు మాటలు పలికె ఓ రామచిలుకా
శనగ చేనుకు నువ్వు కావలికి పోతే
నీ చిలుక ముక్కుకు సత్తు వేయింత
గుజ్జారి కాళ్ళకు గజ్జెలేయింత
నువు పోయె తొవ్వల్ల శనగ పోయింత
శనగ తిని సెయికడుగ సెలమ తోడింత.

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. మాట్లాడండి.

ఇ) పాఠంలో రామచిలుక ఉన్నదిగదా! మీకు ఏ పక్షి అంటే ఇష్టం. ఎందుకు?

ఈ) చేలలో ఏ ఏ పంటలు పండిస్తారు?

ఉ) శనగలతో ఏం వండుతారు?



# II చదువండి

అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి.

1. నీ చిలుక ముక్కుకు సత్తు వేయింతు.
2. నువు పోయె తొవ్వల్ల శనగ పోయింతు.
3. ముద్దు మాటలు, సెలమ, రామచిలుకా.

ఆ) గేయంలో 'శనగ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యంలోని 'శనగ' పదానికి '◯' చుట్టండి.



బండిపై శనగలు అమ్ముతున్నారు.



పిల్లలు శనగలు కొంటున్నారు.



పిల్లలు శనగలు తింటున్నారు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



శనగ

శనగ

| శ | న | గ |
|---|---|---|

| శ | న | గ |
|---|---|---|

ఉ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలు చెప్పండి.

| శ | న | గ | క | రం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

2, 3 అక్షరాలు కలిపి చదువండి.

1, 5 అక్షరాలు కలిపి చదువండి.

2, 3, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| శరం | రంగం | శనగ | గజగజ |
| శకం | శంకరం | ఆగటం | గబగబ |
| గజం | నరకం | శకటం | గలగల |
| జగం | తగరం | శతకం | గరగర |
| తరం | ఉంగరం | కరం | టకటక |
| జనం | గగనం | రంగ | లబలబ |
| రకం | గంగ | నకనక | జరజర |
| కలశం | నరం | నగరం | కటకట |
| నలత | గతం | శకలం | బలగం |

SCERT TELANGANA

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| శ | న | గ |
|---|---|---|
| శ | న | గ |
| శ | న | గ |
| శ | న | గ |
| శ | న | గ |

| క | ల | శం |
|---|---|---|
| క | ల | శం |
| క | ల | శం |
| క | ల | శం |
| క | ల | శం |

| శ | త | కం |
|---|---|---|
| శ | త | కం |
| శ | త | కం |
| శ | త | కం |
| శ | త | కం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

శనగ నగరం శకటం

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. పాప వేలికి  ఉన్నది.

పాప వేలికి .................... ఉన్నది.

2. నాకు  లు ఇష్టం.

నాకు .................... లు ఇష్టం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| క | ట | శ |
| ల | త | ఆ |
| ర | గ | బ |
| ం | న | జ |

1. ..........................
2. ..........................
3. ..........................
4. ..........................
5. ..........................
6. ..........................
7. ..........................
8. ..........................
9. ..........................
10. ..........................

ఉ) కింది అక్షరాలకు చెందిన గడులలో తెలిసిన పదాలు రాయండి.

| శ | న | గ |
|---|---|---|
| | | |

## IV సృజనాత్మకత

కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేసి దాని పేరు రాయండి.



SCERT TELANGANA



# 6. అనప (అ, ప)



అన్న తెచ్చే అనపకాయ
అమ్మకు ఇచ్చే అనపకాయ
ఉడకబెట్టే అనపకాయ
అక్క ఒలిచే అనపకాయ
గుడాలు చేసె అనపకాయ
పచ్చికారం అనపకాయ
అందరు మెచ్చే అనపకాయ
ఆహా! ఓహో! అనపకాయ!



SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఎవరేం చేస్తున్నారో చెప్పండి.



ఇ) పాఠంలో అనపకాయ గుడాలు చేస్తారని చెప్పారు కదా! ఇంకా వేటితో గుడాలు చేస్తారు?

ఈ) మీకు ఏ గుడాలంటే ఇష్టం? ఎందుకు?

# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. కింద గీత గీయండి.

1. అక్క ఒలిచే అనపకాయ.
2. గుడాలు చేసె అనపకాయ.
3. అందరు మెచ్చే అనపకాయ.
4. అమ్మకు, పచ్చికారం, ఆహా!

ఆ) గేయంలో 'అనప' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది వాక్యాల్లో 'అనప' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. చేనులో అనపకాయలు తెంపుతున్నరు.
2. జలజ అనపకాయలు ఒలుస్తున్నది.
3. అమ్మ అనపగింజలతో గుడాలు చేస్తున్నది.

ఈ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి. ఈ అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తించండి.



అనప

అనప

| అ | న | ప |
|---|---|---|
| అ | న | ప |

ఉ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలను చెప్పండి.

| అ | న | ప | శ | క | టం |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

3, 6 అక్షరాలు కలిపి చదువండి.

1, 2, 6 అక్షరాలు కలిపి చదువండి.

5, 3, 6 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| అలక | బలం | శరం | కపటం | శనగ |
| నటన | కనకం | పంజరం | శకటం | తబల |
| పలక | జనప | నగరం | కలశం | ఆన |
| తరక | రంపం | అనంతం | ఉంగరం | కంజర |

ఎ) కింది వరుస పదాలలో వేరుగా ఉన్న పదాలు గుర్తించండి. వాటిని పక్కగదులలో రాయండి.

1. అలక, అనప, అలక, అలక
2. ఉరగం, ఉరగం, ఉరగం, ఉంగరం
3. పంజరం, పంకజం, పంకజం, పంకజం
4. జలం, జపం, జలం, జలం

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| అ | న | ప |
|---|---|---|
| అ | న | ప |
| అ | న | ప |
| అ | న | ప |
| అ | న | ప |

| అం | జ | నం |
|---|---|---|
| అం | జ | నం |
| అం | జ | నం |
| అం | జ | నం |
| అం | జ | నం |

| ప | క | ప | క |
|---|---|---|---|
| ప | క | ప | క |
| ప | క | ప | క |
| ప | క | ప | క |
| ప | క | ప | క |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

అంపకం అనపటం పలకటం

ఇ) కింది అక్షరాలు కలిపి చదువండి. రాయండి.

అ — ర ______
అ — లక ______
అ — టక ______

శ — కలం ______
శ — తకం ______
శ — కటం ______

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మల పేర్లు రాయండి.






.......................... .......................... .......................... ..........................

.......................... .......................... .......................... ..........................

ఉ) | అ | ఆ | ఉ | క | గ | జ | ట | త | న | ప | బ | ర | శ | ం |

ఈ అక్షరాలతో వచ్చే రెండు అక్షరాల పదాలు, మూడక్షరాల పదాలు, నాలుగక్షరాల పదాలు పట్టికలో రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

SCERT TELANGANA

## IV సృజనాత్మకత



అ) గేయాన్ని పొడిగించి చెప్పండి.

మామ తెచ్చే ____________________

____________________

అవ్వకు ఇచ్చే ____________________

____________________





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 7. సవరం (స, వ)



నాయన ఇంటికి వచ్చిండు
పాపకు సవరం తెచ్చిండు
సవరం గూట్లో పెట్టిండు
సవరం అమ్మ చూసింది
గూట్లో సవరం తీసింది
చిట్టీ జడకు వేసింది

SCERT TELANGANA

# I వినండి – మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

ఇ) సవరం ఎప్పుడెప్పుడు పెట్టుకుంటారు? ఎందుకు పెట్టుకుంటారు?

ఈ) సవరం వేసిన జడకు ఏమేం పెట్టుకుంటారు?



# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. పాపకు సవరం తెచ్చిండు.
2. గూట్లో సవరం తీసింది.
3. ఇంటికి, జడకు, చూసింది

ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'సవరం' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



అమ్మ పాపకు సవరంతో జడ వేస్తున్నది.



పాపకు సవరంతో వేసిన జడలో పూలు పెట్టింది.



పాప సవరం జడ ముచ్చటగా ఉన్నది.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



సవరం

## సవరం

| స | వ | రం |
|---|---|---|

| స | వ | రం |
|---|---|---|

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి.

| స | వ | ర | ం | న | ప |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

2, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

3, 4, 6, 4 అక్షరాలు కలిపి చదువండి.

5, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది పదాలు చదువండి.

| | | |
|---|---|---|
| నస | వనం | వరస |
| బస | జనం | నలక |
| వస | నరం | సరసర |
| పస | వరం | నరకం |
| సంత | రసం | వసంతం |
| వంత | పనస | సంతకం |

SCERT TELANGANA

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| స | వ | రం | వ | ర | స | సం | త | కం |
|---|---|---|---|---|---|---|---|---|
| స | వ | రం | వ | ర | స | సం | త | కం |
| స | వ | రం | వ | ర | స | సం | త | కం |
| స | వ | రం | వ | ర | స | సం | త | కం |
| స | వ | రం | వ | ర | స | సం | త | కం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

సంజన పంజరం వలవల శనగ

.............................. .............................. .............................. ..............................

.............................. .............................. .............................. ..............................

.............................. .............................. .............................. ..............................

.............................. .............................. .............................. ..............................

ఇ) బొమ్మ చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1.  తో చెక్క మొద్దులు కోస్తున్నాడు.

.............................. తో చెక్క మొద్దులు కోస్తున్నాడు.

2. చేపలు  లో చిక్కాయి.

చేపలు .............................. లో చిక్కాయి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| వ | జ | ల |
| అ | న | ర |
| ం | త | స |

1. అర
2. ......................
3. ......................
4. ......................
5. ......................
6. ......................

ఉ) కింది అక్షరాలనుపయోగించి జంట పదాలు రాయండి.




ఉదా: బరబర

## IV సృజనాత్మకత



బొమ్మ చూడండి. బొమ్మలో ఎవరెవరున్నారు? వాళ్ళకు పేర్లు పెట్టండి. వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి?



SCERT TELANGANA

# 8. ఊడ (ఊ, డ)



ఊడ పట్టి ఊగుదాం
కొమ్మలెక్కి దుంకుదాం
ఊడ పట్టి పాకుతూ
కొమ్మ మీద చేరుదాం
ఊడ నుంచి ఊడకు
కొమ్మ నుంచి కొమ్మకు
అందకుండ దుంకుదాం
కోతి కొమ్మ ఆడుదాం

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి





అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మలో ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?

ఇ) ఊడలు పట్టుకొని ఊగుతుంటె మీకు ఏమి అనిపిస్తుంది?

ఈ) ఊడలలాగా ఇంకా వేటితో ఊగవచ్చు?

ఉ) గేయంలో పిల్లలు చెట్టుపై ఆడుకుంటున్నారు కదా! నీవు ఏమేం ఆటలు ఆడుతావు? నీకు ఏ ఆటంటే ఇష్టం?

# II చదువండి



అ) గేయంలోని కింది వాక్యాలు, పదాలు గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. ఊడ పట్టి పాకుతూ
2. కొమ్మ నుంచి కొమ్మకు
3. ఊడ పట్టి ఊగుదాం
4. దుంకుదాం, చేరుదాం, అందకుండ, ఆడుదాం

ఆ) కింది వాక్యాల్లో 'ఊడ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. చెట్టుకు ఊడలు ఉన్నాయి.
2. ఊడల చెట్టు దగ్గరకి పిల్లలు పోయినారు.
3. పిల్లలంతా ఊడలు పట్టుకొని ఊగుతున్నారు.

SCERT TELANGANA

ఇ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



ఊడ

ఊడ

| ఊ | డ |
|---|---|

ఊ   డ

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| ఊ | డ | ల | ట | త | క |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 4 అక్షరాలు కలిపి చదువండి.

1, 6 అక్షరాలు కలిపి చదువండి.

5, 3 అక్షరాలు కలిపి చదువండి.

5, 2, 6 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది పదాలకు 'టం' చేర్చి చదువండి. రాయండి.

| | |
|---|---|
| ఊగ ________ | నడప ________ |
| ఆడ ________ | కలప ________ |
| తరగ ________ | కరవ ________ |
| పలక ________ | కడగ ________ |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| ఊ | డ |
|---|---|
| ఊ | డ |
| ఊ | డ |
| ఊ | డ |
| ఊ | డ |

| ఆ | డ | టం |
|---|---|---|
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |
| ఆ | డ | టం |

| ఉ | ర | వ | టం |
|---|---|---|---|
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |
| ఉ | ర | వ | టం |

ఆ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

ఊక వడ ఊట పనస

.................... .................... .................... ....................

తగరం తడక కంజర డబడబ

.................... .................... .................... ....................

ఇ) కింది బొమ్మలకు తగిన పదాలు రాయండి.







.................... .................... ....................

SCERT TELANGANA

ఈ) కింది పదాలు చదువండి. వాటిని కింది అక్షరాలకు చెందిన గడులలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| కల | వల | పలక | పడవ |
| వడ | బండ | తబల | తల |
| అరక | బలపం | కలప | తడక |

| ల | క | డ |
|---|---|---|
| | | |

## IV సృజనాత్మకత



చుక్కలు కలుపుతూ బొమ్మ గీయండి. రంగులు వేయండి. బొమ్మ పేరు రాయండి.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 9. దండ (ద)



తీరొక్క పూలను తెంపుకొచ్చిన
సూదీ దారం తోటి దండ గుచ్చిన
చేమంతుల దండ అమ్మకిచ్చిన
కనకాంబరం దండ అక్కకిచ్చిన
లిల్లిపూల దండ చెల్లెకిచ్చిన
పొన్నపూల దండ పాపకిచ్చిన
సన్నజాజి దండ వదినెకిచ్చిన
గులాబీల దండ గుడిల ఇచ్చిన
ఇంటి దర్వాజకు బంతిపూదండ
నా చిట్టి జడకేమొ సిరిమల్లెదండ

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయం చేయండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.



ఇ) ఏ ఏ పూల దండలను ఎవరెవరికిచ్చారు?

ఈ) నీకు ఏ పూలంటే ఇష్టం? ఎందుకిష్టం?

ఉ) పూలదండలు ఎప్పుడెప్పుడు ఉపయోగిస్తారు? ఎవరెవరికి వేస్తారు?

## II చదువండి

అ) గేయంలో కింది వాక్యాలు, పదాలు గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. చేమంతుల దండ అమ్మకిచ్చిన
2. పొన్నపూల దండ పాపకిచ్చిన
3. ఇంటి దర్వాజకు బంతిపూదండ
4. పొన్నపూల, గులాబీల, సన్నజాజి, సిరిమల్లె

ఆ) గేయంలో 'దండ' అన్న పదానికి ☐ గీయండి.

ఇ) కింది వాక్యాల్లో 'దండ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

1. పాప పూలను దండగా గుచ్చింది.
2. పాప గుడికి దండ తెచ్చింది.
3. పూజారి దేవుడికి దండ వేశాడు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



గద

గద

| | |
|---|---|
| గ | ద |
| గ | ద |

ఉ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| | | | | |
|---|---|---|---|---|
| గ | ద | వ | డ | ం |
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

2, 3, 4 అక్షరాలు కలిపి చదువండి.

2, 5, 4 అక్షరాలు కలిపి చదువండి.

2, 4 అక్షరాలు కలిపి చదువండి.

3, 5, 2 అక్షరాలు కలిపి చదువండి.

ఊ) కింది పదాలు, వాక్యాలు చదువండి. 'ద' అక్షరం కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| గద | వంద | దవనం | దవడ |
| గడ | కంద | వందనం | దడదడ |
| జడ | దండ | నందనం | గబగబ |
| దడ | దంతం | చందనం | గడగడ |
| వడ | గండం | కదనం | దబదబ |

ఆ పలక జలజ పలక.

ఆ దండ వసంత దండ.

ఆ బలపం వనజ బలపం.

ఆ గంప లత గంప.

SCERT TELANGANA

# III రాయండి



అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| దం | డం |
|---|---|
| దం | డం |
| దం | డం |
| దం | డం |
| దం | డం |

| దం | తం |
|---|---|
| దం | తం |
| దం | తం |
| దం | తం |
| దం | తం |

| వం | ద | నం |
|---|---|---|
| వం | ద | నం |
| వం | ద | నం |
| వం | ద | నం |
| వం | ద | నం |

ఆ) కింది పదాలు చూసి గీతల్లో అందంగా రాయండి.

దవడ వరద గరక వదనం వంకర

................ ................ ................ ................ ................

................ ................ ................ ................ ................

................ ................ ................ ................ ................

................ ................ ................ ................ ................

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. దేవుని మెడలో  వేద్దాం.

   దేవుని మెడలో ................ వేద్దాం.

2. భీముని చేతిలో  ఉన్నది.

   భీముని చేతిలో ................ ఉన్నది.

3. ఏనుగు  తెల్లన.

   ఏనుగు ................ తెల్లన

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| బ | ర | శ | న |
| స | జ | ప | గ |
| ఉ | అ | త | డ |

1. శనగ
2. ..........................
3. ..........................
4. ..........................
5. ..........................
6. ..........................

ఉ) కింది పదాలలో మొదటి అక్షరం తొలగించగా ఏర్పడే కొత్త పదాలు పక్కన రాయండి. చదువండి.

1. తగరం – ________
2. సవరం – ________
3. పవనం – ________
4. సరసం – ________
5. శనగ – ________
6. దవడ – ________

Note: printed numbering in the right column is 5, 6, 7:

5. సరసం – ________
6. శనగ – ________
7. దవడ – ________

## IV సృజనాత్మకత



కింది బొమ్మ చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



# 10. ఈత (ఈ)



చెరువుకు పోదాం చెలో చెలో
ఈతలు కొడదాం చెలో చెలో
ఈత కొడుతూ పోటీ పడుతూ
చేపలమవుదాం చెలో చెలో

ఈతకు పోదాం చెలో చెలో
చేపలమవుదాం చెలో చెలో
చేపల్లాగ ఈత కొడుతూ
మట్టిని తెద్దాం చెలో చెలో

ఈతకు పోదాం చెలో చెలో
మట్టిని తెద్దాం చెలో చెలో
బంక మట్టితో బొమ్మలు చేసి
ఆటలాడుదాం చెలో చెలో
చెలో చెలో... చెలో చెలో

# I వినండి - మాట్లాడండి





అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

ఇ) గేయంలో పిల్లలు ఏమేం చేద్దామని చెపుతున్నారు?

ఈ) గేయంలో పిల్లలు బంకమట్టితో బొమ్మలు చేస్తాం అని చెప్పారు గదా! మీరైతే మట్టితో ఏమేం బొమ్మలు చేస్తారు?

# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. ఈత కొడుతూ పోటీపడుతూ
2. చేపల్లాగా ఈత కొడుతూ
3. ఈతకు పోదాం చెలో చెలో
4. ఈతలు, మట్టిని, బొమ్మలు, చెరువుకు

ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'ఈత' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



ఈత పోటీ జరిగింది.



రవి ఈత కొట్టాడు.



ఈత పోటీలో రవికి బహుమతి వచ్చింది.

SCERT TELANGANA

ఇ) కింది బొమ్మచూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



ఈక

ఈక

| ఈ | క |
|---|---|

| ఈ | క |
|---|---|

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| ఈ | గ | క | త | ల |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 2 అక్షరాలు కలిపి చదువండి.

1, 3 అక్షరాలు కలిపి చదువండి.

1, 4 అక్షరాలు కలిపి చదువండి.

1, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది బొమ్మలకు తగిన పదానికి '◯' చుట్టండి.

1.  ఈల, ఈత, ఈగ
2.  ఈల, ఈగ, ఈక
3.  ఈగ, ఈత, ఈక
4.  ఈత, ఈల, ఈక

ఊ) కింది పదాలు చదువండి. 'ఈ' అక్షరానికి '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| ఈగ | ఈత | లత ఈల | ఈగడం |
| ఈల | ఈగ తల | గజ ఈత | ఈడ |
| ఈక | ఈదడం | ఈవల | ఈదర |

SCERT TELANGANA

# III రాయండి

అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| ఈ | ల |
|---|---|
| ఈ | ల |
| ఈ | ల |
| ఈ | ల |
| ఈ | ల |

| ఈ | క |
|---|---|
| ఈ | క |
| ఈ | క |
| ఈ | క |
| ఈ | క |

| ఈ | గ | త | ల |
|---|---|---|---|
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |
| ఈ | గ | త | ల |

ఆ) కింది పదాలు చూసి గీతల్లో అందంగా రాయండి.

ఈత ఈదడం లత ఈల

ఇ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. ఈ  ఎగురుతున్నది.

ఈ .................... ఎగురుతున్నది.

2. ఈ  నెమలి ఈక.

ఈ .................... నెమలి ఈక.

SCERT TELANGANA

3. రాజు  ను ఊదాడు.

రాజు ........................ ను ఊదాడు.

4. చెరువులో శీను  కొడుతున్నాడు.

చెరువులో శీను ........................ కొడుతున్నాడు.

**ఈ) కింది గళ్ళలో ఉన్న అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| వ | ఈ | ప | క | ఉ | త | న | గ |
| డ | ం | జ | ల | శ | స | బ | అ |

ఈగ ........................ ........................

........................ ........................ ........................

........................ ........................ ........................

........................ ........................ ........................

## IV సృజనాత్మకత



**కింది బొమ్మ చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.**



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 11. మంచం (మ, చ)



తాత కొన్నాడు కొత్త మంచం
నాయన తెచ్చే నవారు మంచం
అమ్మకేమో అల్లిన మంచం
అన్నకు ఇచ్చే నులకా మంచం
అక్క మెచ్చెను పట్టె మంచం
నాకు నచ్చిన పొట్టి మంచం
గట్టి మంచమని ఎగిరితె కొంచెం
పట్టున విరిగెను పొట్టి మంచం

# I వినండి - మాట్లాడండి





అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఎవరెవరికి ఏ ఏ మంచాలు ఉన్నవో చెప్పండి.

ఇ) మీ ఇంట్లో ఏ ఏ వస్తువులు ఎవరు తీసుకొస్తారో చెప్పండి.

ఈ) నీకు ఏ మంచంలో పడుకోవడం ఇష్టం. ఎందుకు?

# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. ఆ వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. అమ్మకేమో అల్లిన మంచం.
2. అక్క మెచ్చెను పట్టె మంచం.
3. తాత, పాత, నవారు, నులక, ఎగిరితె

ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'మంచం' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



చెట్టుకింద మంచం ఉన్నది.



మంచం దగ్గరికి తాత వచ్చాడు.



తాత మంచంమీద పడుకున్నాడు.

SCERT TELANGANA

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదువండి. అక్షరాలు చదువండి. ఈ అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తించండి.



కంచం

| కం | చం |
|---|---|

మంచం

| మం | చం |
|---|---|



| కం | చం | మం | చం |
|---|---|---|---|

ఈ) కింది గళ్ళలోని అక్షరాలు చెప్పండి.

| మ | చ | ం | క | ట |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

1, 3, 5 అక్షరాలు కలిపి చదువండి.

4, 3, 5, 4, 3 అక్షరాలు కలిపి చదువండి.

4, 3, 2, 3 అక్షరాలు కలిపి చదువండి.

4, 5, 4, 5 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది పదాలు చదువండి, 'మ' ఉన్న పదాలకు '◯' చుట్టండి. 'చ' ఉన్న పదాల కింద గీత గీయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| రమ | మంట | మర | అటక | అమల | చలనం |
| మరక | చరక | మసక | జమ | రచన | మకరం |
| కంచం | కమలం | మడత | చదరం | మనం | బరబర |
| చలం | చందనం | చదరంగం | పంచ | చంచలం | చకచక |
| మమత | మంటపం | గమనం | వచనం | మలమల | కరకర |

SCERT TELANGANA

# III రాయండి

అ) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి. కలిపి చదువండి.

| మం | చం |
| --- | --- |
| మం | చం |
| మం | చం |
| మం | చం |
| మం | చం |

| చం | ద | నం |
| --- | --- | --- |
| చం | ద | నం |
| చం | ద | నం |
| చం | ద | నం |
| చం | ద | నం |

| మల | మల |
| --- | --- |
| మల | మల |
| మల | మల |
| మల | మల |
| మల | మల |

ఆ) కింది పదాలు చూసి గీతల్లో అందంగా రాయండి.

కమల కంచం మమత మంచం

ఇ) కింద 'చ' కు పక్కనున్న అక్షరాలు కలిపి చదువండి, రాయండి.

చ – వక, దరం, లనం, దరంగం, కచక



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మలు చూడండి. బొమ్మకు సరైన పదం ఖాళీలో రాయండి.

1. చెరువులో  ఉన్నది.

చెరువులో .......................... ఉన్నది.

2. నీటిలో  ఉన్నది.

నీటిలో .......................... ఉన్నది.

3. ఇది నులక .

ఇది నులక ..........................

4. అమ్మ  చేస్తున్నది.

అమ్మ .......................... చేస్తున్నది.

ఉ) కింది పదంలోని అక్షరాలతో వచ్చే మరికొన్ని పదాలు రాయండి.

మనం చదవగలం

ఉదా: మంచం .......................... ..........................

.......................... .......................... ..........................

.......................... .......................... ..........................

## IV సృజనాత్మకత



కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



# 12. ఓడ (ఒ, ఓ, ఔ)

ఒప్పుల కుప్పా
ఒయ్యారి భామా
ఓడల వాయె
మీసాల మామ

ఓడలో మామకు
ఓకార మొస్తే
ఔదలూరి అత్త
ఆగమాగ మాయె

కూసాల పడ్డ
మామను జూసి
ఔరా అంటూ
అందరు నవ్విరి





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయం చేయండి.

ఆ) పాఠం బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారు?

ఇ) మామకు ఓకారమెచ్చింది గదా! ఎందుకు వచ్చి ఉంటుంది?

ఈ) మీకు నవ్వు తెప్పించిన సంఘటనలు / సందర్భాలు చెప్పండి.



# II చదువండి

అ) గేయంలో కింది వాక్యాలు, పదాలు గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. ఒడల వాయె
2. ఔరా అంటూ
3. ఒయ్యారి భామా!
4. ఔదలూరి, ఓకార, ఒప్పుల

ఆ) గేయంలో 'ఒ, ఓ, ఔ' అక్షరాలు ఉన్న పదాలను గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. వాక్యాలలో 'ఒ', 'ఓ', 'ఔ' అక్షరాలు ఉన్న పదాలు గుర్తించి '◯' చుట్టండి.



చిలుక నోటిలో ఒక కార్డు ఉన్నది.



చిలుక ఓడలో పోతున్నది.



చిలుక ఔటును పేలుస్తున్నది.

SCERT TELANGANA

ఈ) కింది బొమ్మలు చూడండి. పదాలు, అక్షరాలు చదువండి.

1





| ఒకటి | ఓడ | ఔటు |
|---|---|---|
| ఒ క టి | ఓ డ | ఔ టు |

ఉ) కింది వాక్యాలు చదువండి.“ఒ, ఓ, ఔ” అక్షరాలున్న పదాలను గుర్తించి వాటి కింద గీత గీయండి.

బడిలో బొమ్మల పోటీ పెట్టారు.
ఓబులేసు ఒంటె బొమ్మ గీసిండు.
గోపి ఓడ బొమ్మ గీసిండు.
విమల ఔటు బొమ్మ గీసింది.
పోటీలో ఓబులేసు గెలిచిండు.



ఊ) కింది వర్ణమాల చూడండి. ఇప్పటివరకు మీరు నేర్చుకొన్న అక్షరాలకు ‘ ◯ ’ చుట్టండి.

| వర్ణమాల | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | | |
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## III రాయండి

అ) కింది పదాలు గీతల్లో అందంగా రాయండి.

| | | |
|---|---|---|
| ఒకటవ | ఓడ | ఔదల |

## IV సృజనాత్మకత

కింది బొమ్మ చూడండి. బొమ్మలో ఏమేం ఉన్నవి? కథను ఊహించి చెప్పండి.



SCERT TELANGANA



# 13. కాకర కాయ (ా, య)



ఎన్ని ఇత్తుల కాకరకాయ?
ఏడు ఇత్తుల కాకరకాయ
ఎన్ని రోజుల కాకరకాయ?
ఏడు రోజుల కాకరకాయ
ఎవ్వరు తెంపిరి కాకరకాయ?
తాత తెంపెను కాకరకాయ
ఎవ్వరు వండిరి కాకరకాయ?
మామ వండెను కాకరకాయ

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారు చెప్పండి?

ఇ) మీకు తెలిసిన కూరగాయల పేర్లు చెప్పండి. మీకు ఏ కూరగాయలంటే ఇష్టం? ఎందుకు?



ఈ) గేయంలో తాత తెంపిన కాకరకాయలు మామ వండాడు కదా! మీ ఇంట్లో కూరగాయలు ఎవరు తెస్తారు? ఎవరు వండుతారు?

ఉ) మామ వండిన కాకరకాయకూర ఎవరు తిని ఉంటారు? తరువాత ఏం జరిగి ఉంటుంది?

SCERT TELANGANA

## II చదువండి



అ) కింది గేయ పాదాలు, పదాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి. పదాలకు '◯' చుట్టండి.

1. ఏడు రోజుల కాకరకాయ
2. ఎవ్వరు వండిరి కాకరకాయ?
3. ఏడు ఇత్తుల కాకరకాయ
4. కాయ, తాత, మామ, కాకర

అ) బొమ్మలు చూడండి. వాటి కింద పేర్లు చదువండి. పక్కనున్న గేయంలో ఆ పదాలు ఎక్కడున్నవో గుర్తించి వాటి కింద గీత గీయండి.



టమాట



జామకాయ



ఆనపకాయ



వంకాయ

తియ్యనైన జామకాయ
కమ్మనైన వంకాయ
చప్పనైన ఆనపకాయ
ఎర్రనైన టమాట
తోటలోన ఉన్నయి
తెంపుదాము రండిరా!

ఇ) పాఠం గేయంలో మరియు పై గేయంలో " ా " ఉన్న అక్షరాలు మరియు "య"ను గుర్తించి వాటికి '◯' చుట్టండి.

ఈ) గళ్ళల్లో ఉన్న అక్షరాలు చదువండి. వాటితో పదాలు చెప్పండి.

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ |
| కా | గా | చా | జా | టా | డా | తా | దా | నా | పా | బా | మా | యా | రా | లా | వా |

ఉ) కింది పదాలు చదువండి. "య", " ా " ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| జామ | సాయం | పాట | గాయం | తామర | నాగ |
| జాతర | పాతర | గాలం | దారం | కాగడ | బయట |
| పాయ | వాన | మాయం | పటాక | పార | దయ |

## III రాయండి



అ) కింది అక్షరాలకు దీర్ఘం ( ా ) చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ా | | | | | | | | | | | | | | | | | | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఆ) కింది పదాలు చదువండి. ఆ పదాలలోని మొదటి అక్షరానికి దీర్ఘం పెట్టి రాయండి. చెప్పండి.

ఉదా: 1. కలం : కాలం ........ 6. జమ : ........ 11. పదం: ........

2. కరం : ........ 7. నవ : ........ 12. శతం: ........

3. వరం: ........ 8. వడ : ........ 13. సరం: ........

4.. కడ : ........ 9. పర : ........ 14. జడ : ........

5. రమ : ........ 10. తపం: ........ 15. వన : ........

ఇ) అక్షరాలను కలిపి పదాలు చదువండి. రాయండి.




1. ........

2. ........

3. ........

4. ........

5. ........

ఈ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కా | క | ర | కా | య |
| మా | పా | ప | పా | ట |
| మా | తా | త | మా | ట |
| పా | ట | కా | వా | లా |
| ఆ | ట | ఆ | డా | వా |

1. ........

2. ........

3. ........

4. ........

5. ........

SCERT TELANGANA

# IV సృజనాత్మకత

అ) గేయాన్ని పొడిగించండి.



ఎవ్వరు వండిరి కాకరకాయ?

మామ వండెను కాకరకాయ?

ఎవ్వరు తినిరి ________________

________________________

________________________

________________________

ఆ) కింది బొమ్మ చూడండి. దాని గురించి చెప్పండి. మట్టితో కూరగాయల బొమ్మలు చేసి మీ తరగతిలో పెట్టండి. వాటి గురించి చెప్పండి.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 14. గీతల అంగి ( ి, ీ )



చిన్నోడమ్మా చిన్నోడు
అల్లరి చేసే చిన్నోడు
కొయ్యకు ఉన్న గీతల అంగిని
కోరిక తోని తొడిగిండు
అంగిల నిండా మునిగిండు
అయ్య ఫక్కున నవ్విండు

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి





అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి?

ఇ) చిన్నోడు తొడుక్కున్న అంగీ ఎవరిది?

ఈ) ఈ విధంగా నువ్వు చేసిన అల్లరి పనులు ఏవి?

ఉ) మీ దోస్తులు చేసిన అల్లరి పనులు చెప్పండి.

# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి.

1. కోరిక తోని తొడిగిండు
2. అయ్య ఫక్కున నవ్విండు
3. అంగిల నిండా మునిగిండు

ఆ) గేయంలో ' ి ', ' ీ ' ఉన్న అక్షరాలు గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో ' ి ', ' ీ ' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



కాకి తలపై కిరీటం ఉన్నది.



కిరీటం పక్కన పెట్టి కాకి నీళ్ళు తాగుతున్నది.



కాకి కిరీటం చిలుక పెట్టుకున్నది.

SCERT TELANGANA

ఈ) కింది గళ్ళల్లోని ‘ ి ’, ‘ ీ ’ తో ఉన్న అక్షరాల్లో తేడాను గుర్తిస్తూ చదువండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ి | కి | గి | చి | జి | టి | డి | తి | ది | ని | పి | బి | మి | యి | రి | లి | వి | శి | సి |
| ీ | కీ | గీ | చీ | జీ | టీ | డీ | తీ | దీ | నీ | పీ | బీ | మీ | యీ | రీ | లీ | వీ | శీ | సీ |

ఉ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదువండి. అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.







| సంచి | చీమ | విమానం | మీసం | కిరీటం |
|---|---|---|---|---|
| సం - చి | చీ - మ | వి - మా - నం | మీ - సం | కి - రీ - టం |

ఊ) కింద గీత గీసిన అక్షరాల్లోని తేడాను గుర్తిస్తూ పదాలు చదువండి.

| ి / ఇ | | ీ / ఈ | ి / ఇ | | ీ / ఈ |
|---|---|---|---|---|---|
| కిటికి | – | కీటకం | నిజం | – | నీడ |
| గిలక | – | గీత | పిలక | – | పీట |
| చిలక | – | చీమ | మిరప | – | మీగడ |
| జింక | – | జీడి | వరి | – | లారీ |
| తిలకం | – | తీగ | చలి | – | లీల |
| సినిమా | – | సీసా | శివ | – | శీను |

SCERT TELANGANA

# III రాయండి



అ) కింది అక్షరాలకు ా, ి, ీ ఉంచి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | | | | | | | | | | | | | | | | | | |
| ి | | | | | | | | | | | | | | | | | | |
| ీ | | | | | | | | | | | | | | | | | | |

ఆ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1.  కాయ తింటాం.

..............................................................
..............................................................

2.  కారం.

..............................................................
..............................................................

3.  కలసి ఉంటాయి.

..............................................................
..............................................................

ఇ) కింది గుణింతాక్షరాలు చదివి, ఇచ్చిన పదాలలో సరైన అక్షరాన్ని ఉంచి రాయండి.

( పి, చి, సీ, టి, పీ, బీ, నీ )

1. ________ త  2. ________ లక  3. ________ లుక

4. అర ________  5. ________ క  6. ఒక ________

7. ________ ర  8. ________ డ  9. చీక ________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది వాక్యాలు గీతల మధ్య అందంగా రాయండి.

పాప ఆట ఆడింది

నీలిమ దబదబ నడిచింది

బావికి గిరక ఉంది

## IV సృజనాత్మకత



కింది బొమ్మ చూడండి. వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నరో ఊహించి చెప్పండి.



SCERT TELANGANA



# 15. మూకుడు ( ూ, ూ )



సంక్రాంతి పండుగకు సకినాలు అరిసెలు
పాత బియ్యం దెచ్చి పిండి పట్టిచ్చి

మూలకు ముడుచుకోనున్న
మూకుడును తెచ్చి, పొయి మీద పెట్టి
చుట్టినా సకినాలు చక్కగా గోలిస్తె
ముగ్గేసినట్లున్నది
మూకుట్ల ముగ్గేసినట్లున్నది
చూడబుద్ధయితున్నది

సుయ్యి సుయ్యి మంటూ తియ్యటి అరిసెలు
ముద్దుగా మూకుట్ల గోలుతూ వుంటె
తినబుద్ధి పుడుతున్నది
తొందరగ
తినబుద్ధి పుడుతున్నది.

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయం చేయండి.

ఆ) పాఠం బొమ్మ చూడండి. ఏం చేస్తున్నారో చెప్పండి.

ఇ) మీ ఇంట్లో ఏయే పిండివంటలు చేస్తారు?

ఈ) వేటిని చూస్తే నీకు నోరూరుతుంది?



# II చదువండి



అ) గేయంలో కింది వాక్యాలు గుర్తించండి. వాక్యాల కింద గీత గీయండి.

1. మూకుట్ల ముగ్గేసినట్లున్నది
2. మూకుడును తెచ్చి
3. చూడబుద్ధయితున్నది

ఆ) గేయంలో( ు ) కొమ్ము, ( ూ ) కొమ్ముదీర్ఘం ఉన్న పదాలు గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాలలో ' ు ', ' ూ ' ఉన్న అక్షరాలు గుర్తించి '◯' చుట్టండి.



పాప గుడికి పోతున్నది.



గుడివద్ద పూలదండలు కొన్నది.



పూలదండలు పూజారికి ఇచ్చింది.

SCERT TELANGANA

ఈ) కింది గళ్ళలోని ('ు', 'ూ') తో ఉన్న అక్షరాలు తేడాతో చదువండి. వాటితో ఏర్పడే పదాలు చెప్పండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ు | కు | గు | చు | జు | టు | డు | తు | దు | ను | పు | బు | ము | యు | రు | లు | వు | శు | సు |
| ూ | కూ | గూ | చూ | జూ | టూ | డూ | తూ | దూ | నూ | పూ | బూ | మూ | యూ | రూ | లూ | వూ | శూ | సూ |

ఉ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదువండి. అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.



పులి

| పు | లి |



పాము

| పా | ము |



మూడు

| మూ | డు |



ఆవు

| ఆ | వు |



దూడ

| దూ | డ |

ఊ) కింద గీత గీసిన అక్షరాలలోని తేడా గుర్తిస్తూ పదాలు చదువండి.

కుండ – కూజా
గుడి – గూడు
చురక – చూరు
రాజు – జూలు

తుపాకి – తూరుపు
దురద – దూరం
నులక – నూరు
పులుసు – పూలు

బురద – బూడిద
మునగ – మూడు
రుచి – రూపాయి
సుడి – సూది

ఎ) కింది అక్షరాలు కలుపుతూ పదాలు చదువండి. రాయండి.

క
గు
బ
త
అ
ద
ప

రువు





........................ ........................
........................ ........................
........................ ........................
........................

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# III రాయండి



అ) కింది గళ్ళలోని అక్షరాలకు ా ి ీ ు ూ ఉంచి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | కా | | | | | | | | | | | | | | | | | |
| ి | కి | | | | | | | | | | | | | | | | | |
| ీ | కీ | | | | | | | | | | | | | | | | | |
| ు | కు | | | | | | | | | | | | | | | | | |
| ూ | కూ | | | | | | | | | | | | | | | | | |

ఆ) పై అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

ఇ) కింది అక్షరాలకు 'ు (కొమ్ము)' ఉంచి చదవండి. రాయండి.

ఉదా: గ ర వ – గురువు

1. ప ల స –
2. క ద ర –
3. ప ల ప –
4. మ ద ర –
5. క న క –
6. బ ర జ –
7. క ర ప –
8. ప ర గ –
9. మ ర క –

SCERT TELANGANA

ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి ' ా ' చేర్చి చదువండి. రాయండి.

1. త నీ గ ........................
2. క తు రు ........................
3. గ డు ........................
4. య రి యా ........................
5. ప జా రి ........................



ఉ) గళ్ళలోని పదాలు చదువండి. పక్షులు, జంతువులను వేరుచేసి రాయండి.

| | | |
|---|---|---|
| ఆవు | పంది | కాకి |
| చిలుక | జింక | పావురం |
| పులి | బాతు | పాము |

| పక్షులు | జంతువులు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

## IV సృజనాత్మకత



గేయాన్ని పొడిగించి పాడండి.

మూకుట్ల సకినాలు సుయ్యిసుయ్యిమంటుంటె
______________________
మూకుట్ల అరిసెలు ఎర్రగ గోలుతుంటే
______________________
మూకుట్ల బజ్జీలు ______________
______________________
మూకుట్ల ______________
______________________





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA



# 16. ఇటుక (ఇ)



ఇటుకలూ ఇటుకలూ ఇటుకలోరన్నయ్య
బంకమన్ను తెచ్చినం ఇటుకలోరన్నయ్య
కసాబిసా తొక్కినం ఇటుకలోరన్నయ్య
సాంచలోన ఏసినం ఇటుకలోరన్నయ్య
ఇటుకబెడ్డ జేసినం ఇటుకలోరన్నయ్య
గట్టివడ్డ ఇటుకలను ఇటుకలోరన్నయ్య
బట్టిలోన కాల్చినం ఇటుకలోరన్నయ్య
ఒక్కొక్క ఇటుకపేర్చి ఇటుకలోరన్నయ్య
బొమ్మరిల్లు కట్టినం ఇటుకలోరన్నయ్య



# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మలో చూసి ఏం జరుగుతున్నదో చెప్పండి.

ఇ) ఇటుకలను ఇల్లు కట్టుకోవడానికి వాడుతాం, ఇంకా ఏమేం కట్టుకోవడానికి వాడుతాం?

ఈ) ఇల్లు కట్టుకోవడానికి ఇటుకతోపాటు ఇంకా ఏమేం కావాలి?



# II చదువండి

అ) కింది గేయ పాదాలు గేయంలో ఎక్కడున్నవో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1. ఇటుకలూ ఇటుకలూ ఇటుకలోరన్నయ్య
2. ఇటుకబెడ్డ జేసినం
3. బొమ్మరిల్లు కట్టినం

ఆ) గేయంలో 'ఇ' ఉన్న పదాలు గుర్తించి '◯' చుట్టండి.

ఇ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో 'ఇటుక' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.



తట్టలో ఇటుకలు ఉన్నాయి.



తట్టను తలపై పెట్టుకొని ఇటుకలు తెస్తున్నది.



ఇటుకలతో గోడ కడుతున్నారు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఈ) కింది బొమ్మ చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి. ఈ అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తించండి.



ఇటుక

| ఇ | టు | క |
|---|---|---|
| 1 | 2 | 3 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

1, 3 అక్షరాలు కలిపి చదువండి.

1, 2 అక్షరాలు కలిపి చదువండి.

ఉ) కింది వాక్యాలు చదువండి. వాటిలో 'ఇ' అక్షరం ఉన్న పదాలకు '◯' చుట్టండి.

1. నీవు ఇంగువ వాసన చూశావా?
2. ఇనుప బీరువా మంచిగున్నది.
3. ఇంటికి ఇరుకు గదులు ఉండకూడదు.
4. బండికి ఇరుసు ఉండాలి.
5. శీను, శివ ఇసుకలో ఆటలు ఆడారు.

ఊ) కింది పదాలు గబగబా చదువండి.

1. అటుకులు చిటుకులు.
2. ఉరుకులు పరుగులు.
3. వాగులు వంకలు.
4. మందులు మాకులు.
5. అతుకులు గతుకులు.
6. ఆటలు పాటలు.

ఎ) కింది అక్షరాలు కలిపి చదువండి. రాయండి.

ఇ — టుక ....................................

ఇ — నుము ....................................

ఇ — రుసు ....................................

ఇ — తను ....................................

ఇ — రుకు ....................................

SCERT TELANGANA

# III రాయండి



అ) బొమ్మ చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1. ఇంటిని  లతో కడుతారు.

   ఇంటిని ........................ లతో కడుతారు.

2.  కి రంగు వేస్తారు.

   ........................ కి రంగు వేస్తారు.

3.  కింద  ఉన్నది.

   ........................ కింద ........................ ఉన్నది.

ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి. వాటితో వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఇ | రు | సు | వ |
| ము | టు | ను | ల |
| త | ర | క | డు |

........................ ........................

........................ ........................

........................ ........................

........................ ........................

....................................................................................................

....................................................................................................

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) కింది అక్షరాలతో వచ్చే పదాలు రాయండి.

| అ | క | ప | త |
|---|---|---|---|
| ఉదా: అనప | కమలం | పలక | తల |
| ........ | ........ | ........ | ........ |
| ........ | ........ | ........ | ........ |
| ........ | ........ | ........ | ........ |
| ........ | ........ | ........ | ........ |

ఈ) కింది పదాలలోని అక్షరాలు సరిచేసి రాయండి.

టఊ   లఇ   యద   తంఇ   లతఇవ

........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........

## IV సృజనాత్మకత

ఇల్లు బొమ్మకు రంగులు వేయండి. గేయం పొడిగిస్తూ పాడండి.



చిన్న చిన్న ఇల్లు
చిన్నారి ఇల్లు
అందమైన ఇల్లు
________
________
________
________

SCERT TELANGANA



# 17. ఎలుక-ఏనుగు (ఎ, ఏ, ఐ)

అనగనగా ఒక అడవి. ఆ అడవిలో జంతువులు ఉండేవి. వాటితోపాటు ఎలుక, ఏనుగు ఉండేవి. ఎలుక, ఏనుగుతో సోపతి చేయాలనుకున్నది. కాని ఏనుగు లెక్క చేయలేదు.

ఒకనాడు ఏనుగు వేటగాడి వలలో చిక్కుకొన్నది. భయంతో చూసింది.

అంతలో అటువైపు ఎలుక వచ్చింది. వలలో చిక్కిన ఏనుగును చూసింది. దానిని కాపాడాలనుకున్నది. వెంటనే వలను కొరికింది. ఏనుగును అపాయం నుండి తప్పించింది.

ఏనుగు తన తప్పు తెలుసుకొన్నది. చిన్నగ వున్నా, పెద్దగ వున్నా ఎవరి గొప్ప వారిదేనని తెలుసుకొన్నది. ఎలుకను మెచ్చుకొన్నది.

అప్పటి నుండి ఎలుక, ఏనుగు ఐక్యతతో ఉన్నవి. వీటిని చూసి అడవిలోని జంతువులు కూడ ఐక్యతతో ఉండసాగాయి.



SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) పాఠం బొమ్మ చూడండి. ఎవరెవరు ఉన్నారు? ఏం జరుగుతున్నది?

ఆ) ఎలుక, ఏనుగు కథను సొంతమాటల్లో చెప్పండి.

ఇ) అడవిలో పెద్దగా ఉండే, చిన్నగా ఉండే కొన్ని జంతువుల పేర్లు చెప్పండి.

ఈ) పక్క బొమ్మలో సింహంతో, కుందేలు ఏం మాట్లాడుతుండవచ్చు?



## II చదువండి

అ) పాఠంలో ఎలుక, ఏనుగు, ఐక్యత పదాలను గుర్తించండి. వాటి చుట్టూ '◯' చుట్టండి.

ఆ) కింది వాక్యాల్లో 'ఎ' , 'ఏ', 'ఐ' లతో వచ్చే పదాలు గుర్తించి '◯' చుట్టండి.

1. ఎండలో ఎక్కువ తిరుగుడు మంచిది కాదు.
2. పిల్లలు ఏనుగుతో ఆడుతున్నారు.
3. ఐరేని కుండలకు పూజచేస్తున్నారు.

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు, అక్షరాలు చదువండి. ఈ అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టుల్లో గుర్తించండి.



ఎలుక ఏనుగు ఐదు

SCERT TELANGANA

ఈ) కింది పదాలు చదువండి. 'ఎ', 'ఏ', 'ఐ' అక్షరాలకు '◯' చుట్టండి.

| | | |
|---|---|---|
| ఐదు | ఏడు | ఏమిటి |
| ఎనిమిది | ఎందరు | ఎలుకలు |
| ఐసు | ఎందుకు | ఎంతమంది |
| ఏతం | ఐరావతం | ఐసుబండి |
| ఏనుగు | ఎవరు | ఐలాపురం |

ఉ) కింది వాక్యాలు చదువండి. ఎ, ఏ, ఐ అక్షరాలతో వచ్చిన పదాలు రాయండి.

ఎలుక ఏనుగును కలిసింది.
ఎలుకను ఏనుగు ఇలా అడిగింది.
"నీకు ఏమి కావాలి?
ఐసు కావాలా? గింజలు కావాలా?
కాయ కావాలా? పండు కావాలా?"
ఎలుక "గింజలు కావాలి" అన్నది.
ఏనుగు "ఐదు రూపాయలు తీసుకురా" అన్నది.





| ఎ | ఏ | ఐ |
|---|---|---|
| ______ | ______ | ______ |
| ______ | ______ | ______ |
| ______ | ______ | ______ |

ఊ) కింది అక్షరాలు కలిపి పదాలు రాయండి.

ఎ → వరు, కరం, డమ

ఏ → సు, నుగు, డుపు

ఐ → సు, దు, రావతం

SCERT TELANGANA

ఎ) కింది అక్షరాలను సరిచేసి పదాలను గీతలలో రాయండి.

ఉదా: రువ్వుఎ – ఎరువ్వు

కలుఎ – ..................

ఏగును – ..................

ఎరువ – ..................

రాఐతంవ – ..................

## III రాయండి



అ) కింది వాక్యాలు చదువండి. వాటిని గీతల్లో అందంగా రాయండి.

ఎలుక గింజలు తింటుంది.

..................................................

..................................................

ఏనుగు చెరుకుగడ తింటుంది.

..................................................

..................................................

పాండవులు ఐదుగురు.

..................................................

..................................................

ఏరు దాటడానికి పడవ కావాలి.

..................................................

..................................................



SCERT TELANGANA

ఆ) ఆలోచించి ఖాళీలలో తగిన పదం రాయండి.

1. పసుపురంగు పూవు ______________

2. మీరు చూసిన జంతువు ______________

3. పాప ______________ తాగింది.

4. నేను ______________ తరగతి.

5. నేను చూసిన సినిమా ______________.

## IV సృజనాత్మకత



కింది బొమ్మ చూడండి. వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి.



SCERT TELANGANA



# 18. తేనెటీగ ( ె, ే )



చింత చెట్టు మీద తేనె తెట్టె ఉండెను
తేనెటీగలెన్నొ దాని చుట్టు ఉండెను

తుట్టె చూస్తె నోటిలోన ఊటలూరెను
తేనె జుర్రుకుందమాని మనసు పుట్టెను

తేనెటీగలాను చూసి బుగులు పుట్టెను
అంతలోనె బొంత తోని తాత వచ్చెను
ఈగ లెల్లి పొయ్యేటట్టు పొగను పెట్టెను
చెట్టు ఎక్కి తేనె తెట్టె పట్టుకొచ్చెను
తియ్యనైన తేనె పిండి పంచి పెట్టెను
జుర్రుకున్న పిల్లలింటిదారి పట్టెను

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయం చేయండి.

ఆ) చింతచెట్టు మీద తేనెతెట్టె ఉన్నది కదా! మీరు ఇంకా ఎక్కడెక్కడ తేనెతెట్టెలు చూశారు?

ఇ) తేనెచూస్తె నోటిలో ఊటలూరుతాయి కదా! ఇంకా ఏమేం చూస్తే మీకు నోరూరుతుంది?

ఈ) తాత తేనెను పంచి పెట్టాడు కదా! మీరు ఎప్పుడైన ఏమైనా పంచిపెట్టారా?



# II చదువండి



అ) గేయంలో టీచర్ చెప్పిన వాక్యాలు, పదాలు గుర్తించండి.

ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. పదాలు చదువండి. అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.



తేనెటీగ

తే | నె | టీ | గ



మేక

మే | క



చేప

చే | ప



నెమలి

నె | మ | లి

SCERT TELANGANA

ఇ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ె | కె | గె | చె | జె | టె | డె | తె | దె | నె | పె | బె | మె | యె | రె | లె | వె | శె | సె |
| ే | కే | గే | చే | జే | టే | డే | తే | దే | నే | పే | బే | మే | యే | రే | లే | వే | శే | సే |

ఈ) కింది పదాలు చదువండి. పదాలలోని మొదటి అక్షరాన్ని పై గుణింత పట్టికలో ఎక్కడున్నవో గుర్తించి '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కెరటం | కేక | డేగ | మెరుపు | లేడి | బేడి |
| పేరు | నేల | తేనె | వేరు | మేత | సెలవు |
| చెరుకు | బేరం | చేప | దేవి | సేవ | వెలుగు |
| మేక | జేబు | వేప | సేరు | నెమలి | మెంతికూర |
| తెలుపు | పెరుగు | టేకు | రేగు | మేనమామ | చేను |

ఉ) కింద గీత గీసిన అక్షరాలలో తేడాను గుర్తిస్తూ పదాలు చదువండి.

1. చెలక - చేప
2. చెరుకు - చేను
3. జెండా - జేబు
4. టెంకాయ - టేకు
5. తెలుగు - తేట
6. నెల - నేల
7. పెరుగు - పేరు
8. మెడ - మేడ
9. రెండు - రేగుపండు

ఊ) కింది వాక్యాలు చదివి, ఖాళీల్లో సరైన పదాన్ని రాయండి.

**తేలు, గెలుపు, జెండా, చేదు, చేతులు**

1. ఆటలో ________ నీదే.
2. తినడానికి ముందు ________ కడగాలి.
3. మంచం కింద ________ పాకుతున్నది.
4. వేపాకు ________ గా ఉంటుంది.
5. మూడు రంగుల ________ రెపరెపలాడింది.



SCERT TELANGANA

# III రాయండి



అ) కింది అక్షరాలకు ' ె ', ' ే ' ఉంచి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ె | కె | | | | | | | | | | | | | | | | | |
| ే | కే | | | | | | | | | | | | | | | | | |

ఆ) పై అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.

........................ ........................ ........................

........................ ........................ ........................

ఇ) కింది బొమ్మలు చూడండి. వాటినిబట్టి ఖాళీలలో సరైన పదాలు రాయండి.

    

........................ ల కూర ........................ కాయ

........................ పాలు ........................ గెల

........................ ఈక

ఈ) బొమ్మను చూసి ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1.  అందంగా ఉంటుంది.

........................ అందంగా ఉంటుంది.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

2.  కూర జిగురుగా ఉంటుంది.

.......................... కూర జిగురుగా ఉంటుంది.

3. చెరువులో  ఉంటాయి.

చెరువులో .......................... ఉంటాయి.

4.  కు  కు పరుగుపందెం.

.......................... కు .......................... కు పరుగుపందెం.

ఉ) కింది పట్టికను పూరించండి.

| | ా | ి | ీ | ు | ూ | ె | ే |
|---|---|---|---|---|---|---|---|
| క | కాయ | కిటుకు | కీటకం | కుండ | కూర | కెరటం | కేక |
| గ | | | | | | | |
| బ | | | | | | | |
| న | | | | | | | |
| ప | | | | | | | |

## IV సృజనాత్మకత



కింది బొమ్మలో పిల్లలకు పేర్లు పెట్టండి. వాళ్ళు తేనె గురించి ఏం మాట్లాడుకుంటున్నారు? మీరు ఊహించి మాట్లాడండి.





SCERT TELANGANA

#  19. కొంగ సోపతి ( ొ, ో )



కొండపక్క చెరువులో,
కోటి చేపలుండెరా!
చేపలతో సోపతి
చేసె కొంగ చూడరా!



మాటలెన్నొ చెప్పెరా!
వాటిని నమ్మించెరా!
రోజుకొక్క చేపను
కొంచపోయి మింగెరా!

మింగగా! మింగగా!
ఎండ్రి ఒకటె మిగిలెరా!
దాన్ని కూడ విడువక
కొంచపోతుండగా

బండ మీద చేపముండ్ల
ఎండ్రికాయ చూసెరా!
కొంగబావ దొంగ బుద్ధి
ఎండ్రికి ఎరుకాయెరా!



తెలివి తెచ్చుకొనెనురా!
కొంగమెడను కొరికెరా!
దొంగలతో సోపతి!
ప్రాణాలకు ఆపతి!

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.



ఆ) పాఠం బొమ్మలో ఏ ఏ జంతువులు, పక్షులు ఉన్నాయి?

ఇ) కొంగ చేపలను నమ్మించడానికి ఏం మాటలు చెప్పి ఉండవచ్చు?

ఈ) ఎండ్రికాయ కొంగ మోసాన్ని గుర్తించకుంటే ఏం జరిగేది?

ఉ) ఎట్లాంటి వాళ్ళతో సోపతి చేయవద్దు?

# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు గేయంలో గుర్తించి వాటి కింద గీత గీయండి.

1. కొండపక్క చెరువులో
2. దొంగలతో సోపతి!
3. కొంగబావ దొంగబుద్ధి
4. కొండ, సోపతి, కొంగ

ఆ) 'రా' చివర ఉన్న పదాలు గేయంలో గుర్తించి గీత గీయండి. చదువండి.

ఇ) గేయంలో 'ొ', 'ో' అక్షరాలు గుర్తించి '◯' చుట్టండి. చదువండి.

ఈ) కింది బొమ్మలు చూడండి. వాక్యాలు చెప్పండి. వాక్యాలలోని 'ొ', 'ో' గల పదాలు గుర్తించండి.



కొమ్మపైన కోతి ఉంది.



కోతి కొయ్యలోని మొల పీకింది.



కోతి తోక తెగింది.

SCERT TELANGANA

ఉ) కింది బొమ్మలు చూడండి. పదాలు, అక్షరాలు చదువండి. ఈ అక్షరాలు గుణింతాల చార్టులో గుర్తించండి.






| కొంటెకోతి | కొడవలి | గొడుగు | గోడమీదకోతి |
|---|---|---|---|
| కొం టె కో తి | కొ డ వ లి | గొ డు గు | గో డ మీ ద కో తి |

ఊ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ొ | కొ | గొ | చొ | జొ | టొ | డొ | తొ | దొ | నొ | పొ | బొ | మొ | యొ | రొ | లొ | వొ | శొ | సొ |
| ో | కో | గో | చో | జో | టో | డో | తో | దో | నో | పో | బో | మో | యో | రో | లో | వో | శో | సో |

ఎ) కింది పదాలు చదువండి. ' ొ ', ' ో ' ఉన్న అక్షరాలు పై గళ్ళలో గుర్తించి '◯' చుట్టండి.

కొంగ – కోతి

గొంగడి – గోరు

తొండ – తోక

దొంగ – దోమ

బొంగరం – బోనం

మొసలి – మోకాలు

పొరక – పోక

నొసలు – నోరు




SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# III రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలు రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | | | | | | | | | | | | | | | | | | |
| ి | | | | | | | | | | | | | | | | | | |
| ీ | | | | | | | | | | | | | | | | | | |
| ు | | | | | | | | | | | | | | | | | | |
| ూ | | | | | | | | | | | | | | | | | | |
| ె | | | | | | | | | | | | | | | | | | |
| ే | | | | | | | | | | | | | | | | | | |
| ొ | | | | | | | | | | | | | | | | | | |
| ో | | | | | | | | | | | | | | | | | | |

ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి.


..........................


..........................


..........................


..........................


..........................


..........................


..........................


..........................

SCERT TELANGANA

## ఇ) కింది బొమ్మల ఆధారంగా వాక్యాలు రాయండి.

1.  గింజలు తింటుంది. కోడి గింజలు తింటుంది.

2.  కాయలు తింటుంది.

3.  చేపలు తింటుంది.

4.  ఆకులు తింటుంది.

5.  జంతువులను తింటుంది.

## ఈ) కింది బొమ్మ ఆధారంగా వాక్యాలు రాయండి.

 :

 :

 :

 :

 :

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఉ) కింది గళ్ళలోని పదాలు చదువండి. వాటితో వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| బొంగరం | తోక | గుడి |
| కోతి | లోపల | గోడ |
| కొండ | తోటి | ఆడుకుందాం |
| కోట | మీద | తోట |
| ఇటుక | ఆట | పొడవు |

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## IV సృజనాత్మకత

కింది బొమ్మ గీయండి. పేరు రాయండి. దాని గురించి రెండు వాక్యాలు రాయండి.



1. ______________________________

2. ______________________________



SCERT TELANGANA



# 20. మైదాకు ( ై, ౌ )

ఆషాఢమాసంలో మైదాకు
చిగురించె ఇంపైన మైదాకు
గౌరి, వైష్ణవిపోయి మైదాకు
సైకిలుపై తెచ్చిరి మైదాకు
మెత్తగా నూరిరి మైదాకు
చేతులకు పెట్టిరి మైదాకు
కౌముది చేతికి మైదాకు
కొమ్మలేకనె పండె మైదాకు
మౌనిక చేతికి మైదాకు
మందారమై పూసె మైదాకు



# I వినండి - మాట్లాడండి





అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మ చూసి ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి. మీరు మైదాకు ఎట్లా పెట్టుకుంటారో చెప్పండి.

ఇ) మైదాకును ఎప్పుడెప్పుడు పెట్టుకుంటారో చెప్పండి.

ఈ) మైదాకువలె ఇంకా వేటితో అలంకరించుకుంటారు?

ఉ) గౌరి, వైష్ణవి సైకిలుపై పోయి మైదాకు తెచ్చారు కదా! సైకిలుపై ఇంకా ఏమేం తేవచ్చు?

# II చదువండి



అ) కింది బొమ్మలు చూడండి. వాక్యాలు చెప్పండి. కింది వాక్యాలలోని 'ౌ', 'ై' ఉన్న పదాలకు '◯' చుట్టండి.



గౌరి సైకిలు తొక్కుతున్నది.



గౌరి సైకిలు పై నుండి జారిపడ్డది.



గౌరి మళ్ళీ లేచి సైకిలు తొక్కింది.

ఆ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదువండి. అక్షరాలు చదువండి. ఈ అక్షరాలు గుణింతాల చార్టులో గుర్తించండి.



గౌతమి

| | | |
|---|---|---|
| గౌ | త | మి |



సైకిలు

| | | |
|---|---|---|
| సై | కి | లు |



గౌను

| | |
|---|---|
| గౌ | ను |



రైలు

| | |
|---|---|
| రై | లు |

SCERT TELANGANA

ఇ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి. వాటితో పదాలు చెప్పండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ై | కై | గై | చై | జై | టై | డై | తై | దై | నై | పై | బై | మై | యై | రై | లై | వై | శై | సై |
| ౌ | కౌ | గౌ | చౌ | జౌ | టౌ | డౌ | తౌ | దౌ | నౌ | పౌ | బౌ | మౌ | యౌ | రౌ | లౌ | వౌ | శౌ | సౌ |

ఈ) కింది పదాలు చదువండి. ై, ౌ ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

కైక - కౌలు     గైడు - గౌరి
చైను - చౌక     జైలు - జౌళి
టైరు - టౌను     తైలం - తౌడు
దైవం - దౌడు     పైరు - పౌడరు
మైకు - మౌనం     రైలు - రౌతు

ఉ) కింది వాక్యాలు చదువండి. ై, ౌ గల పదాలు గుర్తించి '◯' చుట్టండి.

1. మా ఊరిలో వరిపైరు బాగా పెరిగింది.
2. మైదాపిండి చపాతీలు బాగుంటాయి.
3. టౌనుకు పోదాం రండి.
4. సైకిలు టైరు పగిలింది.
5. గౌరి ఎరుపు రంగు గౌను వేసుకున్నది.

ఊ) కింది ఖాళీలలో సరిపోయే పదం ఉంచి చదువండి. రాయండి.

( మైకు, సైకిలు, చైను, జైలు, పైసలు, తౌడు )

1. ఒక రూపాయికి నూరు ........................
2. ........................ టైరు పగిలింది.
3. సైకిలు ........................ ఊడింది.
4. దొంగలను ........................ లో ఉంచారు.
5. ........................ లో పాటలు వినిపించాయి.
6. ఆవు ........................ తింటున్నది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA

# III రాయండి

అ) కింది అక్షరాలకు ై, ా చేర్చి చదవండి. వాటితో వచ్చే పదాలు రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ై | కై | గై | | | | | | | | | | | | | | | | |
| ా | కా | | | | | | | | | | | | | | | | | |

........................ ........................ ........................
........................ ........................ ........................

........................ ........................ ........................
........................ ........................ ........................

........................ ........................ ........................
........................ ........................ ........................

ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి.





........................ ........................ ........................
........................ ........................ ........................





........................ ........................ ........................
........................ ........................ ........................

ఇ) బొమ్మను చూసి ఖాళీలు పూరించండి.



........................ మీద ........................ ఉన్నది.

........................ ముందు ........................ ఉన్నది.

........................ వెనుక ........................ ఉన్నది.

SCERT TELANGANA

ఈ) కింది వాక్యాలు గీతలలో అందంగా రాయండి.

రైలులో గౌతమి ఊరికి పోయింది.

మామిడి తోటను చూసింది.

మామిడి కాయలు కోసింది.

## IV సృజనాత్మకత

కింది బొమ్మ చూడండి. కథ చెప్పండి. పదాలు రాయండి.



SCERT TELANGANA



# 21. సింహం - జింక (ణ, ళ, హ)


నారాయణ అడవికి పోయిండు.
అడవిలో జింకను చూసిండు.
గురి చూసి బాణం వేసిండు.


బాణం గురితప్పింది.
జింక పరుగు పెట్టింది.


జింక సింహం గుహలో
దూరింది. వణుకుతు మూలన
నిలుచుంది.సింహం జింకను
చూసింది. కారణం
అడిగింది.














SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) సింహం-జింక కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

ఆ) బొమ్మలు చూడండి. బొమ్మలో ఏమేం ఉన్నవో చెప్పండి.

ఇ) అడవిలో ఇంకా ఏవేం జంతువులు ఉంటాయి?



# II చదువండి



అ) పాఠం చదువండి. కింద ఇచ్చిన వాక్యాలు, పదాల కింద గీత గీయండి.

1. గురి చూసి బాణం వేసిండు.
2. సింహం జింకను చూసింది.
3. తలుపుకు తాళం వేసింది.
4. నారాయణ సింహంను చూసిండు.
5. గుహ, కారణం, బాణం, తాళం

ఆ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదువండి. అక్షరాలు చదువండి. ఈ అక్షరాలు వర్ణమాల, గుణింతాల చార్టుల్లో గుర్తించండి.







| బాణం | | తాళం | | సింహం | |
|---|---|---|---|---|---|
| బా | ణం | తా | ళం | సిం | హం |

SCERT TELANGANA

ఇ) ణ, ళ, హ, క్ష అక్షరాలకు గుణింతాలు రాయండి. చదువండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ణ | | | | | | | | | | | | |
| ళ | | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | | |

ఈ) కింది పదాలు చదువండి. గడిలో ఉన్న అక్షరాన్ని పదాలలో గుర్తించి సున్నా చుట్టండి.

అరుణ, జమున, కంకణం, కరుణ, నందనం, వాణి, వాలం | ణ

కళ, కల, సరళ, శరం, మేళం, శనగ, తాళం | ళ

వనం, హంస, హలం, వరద, ఊహ, పాయసం, హరిత | హ

# III రాయండి



అ) కింది వాక్యాలు చదువండి. చూసి అందంగా రాయండి.

వాణి వీణ వాయించింది.

..........................................................................................

..........................................................................................

హంస ఆకాశంలో విహరించింది.

..........................................................................................

..........................................................................................

హైదరాబాద్ మన రాజధాని.

..........................................................................................

..........................................................................................

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఆ) కింది పదాలతో వాక్యాలు రాయండి.

సింహం : ______________________

______________________

బాణం : ______________________

______________________

జింక : ______________________

______________________

అడవి : ______________________

______________________

## IV సృజనాత్మకత

అ) కింది బొమ్మ చూడండి. కథ చెప్పండి. సింహం, ఒంటెల మధ్య జరిగిన సంభాషణను ఒకరు సింహం, ఇంకొకరు ఒంటెవలె అభినయిస్తూ మాట్లాడండి.



SCERT TELANGANA

# కావాలి, కావాలి



కావాలి! కావాలి!
తీగకు పందిరి కావాలి!



కావాలి! కావాలి!
బడికి గంట కావాలి!

కావాలి! కావాలి!
బావికి గిరక కావాలి!



కావాలి! కావాలి!
పాపకు పలక కావాలి!



SCERT TELANGANA




# 22. పాఠశాల (ఖ, ఛ, ఠ, ఢ)



రారార చిన్నోడ రార చిన్నోడా చిన్నోడ
పాఠశాలకు వచ్చి పాఠాలు చదువూ చిన్నోడ

వాన బడతా ఉంది నేనెట్ల రానూ పెద్దోడ
వణుకు బెడతా ఉంది నేనెట్టరానూ పెద్దోడ

ఛత్రి పట్టుకొని చిన్నంగ రారా చిన్నోడ
దుప్పటి కప్పుకొని ఇప్పుడే రారా చిన్నోడ

ఆట పాటలు ఉంటె బడికైతే వస్తా పెద్దోడ
కథలు ముచ్చట్లుంటె బడికైతె వస్తా పెద్దోడ

ఢంకాలు మోగేటి యుద్ధ కథలుండూ చిన్నోడ
ఖడ్గాలు తిప్పేటి రాజు కథలుండూ చిన్నోడ

పాఠశాలకు వచ్చి పాఠాలు వింటూ పెద్దోడ
ఆట పాటల కథల చదువు నేరుస్తా పెద్దోడ

SCERT TELANGANA

## I వినండి - మాట్లాడండి

అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) చిత్రంలో ఏమేం ఉన్నాయి? ఎవరు ఏం చేస్తున్నారు?

ఇ) నీ స్నేహితుడెవరైనా బడికి రాకుంటే అతనిని నువ్వు ఎట్లా తీసుకొస్తావు?

ఈ) నీకు ఎట్లాంటి బడి అంటే ఇష్టం? ఎందుకు?

ఉ) వానపడుతుంటే నీకేమనిపిస్తుంది?



## II చదువండి

అ) 'ఖ', 'ఛ', 'ఢ', 'ఠ' అక్షరాలున్న పదాలు పాఠంలో, వర్ణమాలలో గుర్తించండి. చదువండి.

ఆ) కింది బొమ్మలు చూడండి. వాక్యాలు చెప్పండి. గీత గీసిన పదాలు చదువండి.



శేఖరు నెమలి పింఛం అమ్ముతున్నాడు.



రేఖ ఒక నెమలి ఈక అడిగింది.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదువండి. అక్షరాలు గుర్తించండి. ఆ అక్షరాలు వర్ణమాలలో గుర్తించండి.



శంఖం

శం ఖం



పింఛం

పిం ఛం



పాఠశాల

పా ఠ శా ల



ఢంకా

ఢం కా

ఈ) కింది గళ్ళల్లోని అక్షరాలు చదువండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఖ | ఖా | ఖి | ఖీ | ఖు | ఖూ | ఖె | ఖే | ఖై | ఖొ | ఖో | ఖౌ | ఖం |
| ఛ | ఛా | ఛి | ఛీ | ఛు | ఛూ | ఛె | ఛే | ఛై | ఛొ | ఛో | ఛౌ | ఛం |
| ఠ | ఠా | ఠి | ఠీ | ఠు | ఠూ | ఠె | ఠే | ఠై | ఠొ | ఠో | ఠౌ | ఠం |
| ఢ | ఢా | ఢి | ఢీ | ఢు | ఢూ | ఢె | ఢే | ఢై | ఢొ | ఢో | ఢౌ | ఢం |

ఉ) కింది బొమ్మల ఆధారంగా చదువండి. వాక్యాలు రాయండి.

1. కమఠం అంటే  ................................................

2. కంఠం అంటే  ................................................

3. పాఠశాల అంటే  ................................................

4. ఖరం అంటే  ................................................

SCERT TELANGANA

ఊ) కింది వాక్యాలు చదువండి. జవాబులు చెప్పండి. రాయండి.

1. పాఠశాల అంటే ఏమిటి? ..............................
..............................

2. ఢంకా ఎట్లా మోగుతుంది? ..............................
..............................

3. ఏనుగు ముఖంతో ఉండే దేవుడు ఎవరు? ..............................
..............................

## III రాయండి



అ) కింది అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి. వాటితో వచ్చే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం | ః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఖ | | | | | | | | | | | | | |
| ఛ | | | | | | | | | | | | | |
| ఠ | | | | | | | | | | | | | |
| ఢ | | | | | | | | | | | | | |

.............................. .............................. ..............................
.............................. .............................. ..............................

.............................. .............................. ..............................
.............................. .............................. ..............................

ఆ) గళ్ళలోని పదాలతో వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| గాడిద | పాఠశాల | అందంగా | అంటే |
| గొంతు | ఉంటుంది | ఢమఢమ | ఖరం |
| కమఠం | మోగింది | నెమలి | కంఠం |
| బడి | పింఛం | ఢంకా | తాబేలు |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఉదా: నెమలి పింఛం అందంగా ఉంటుంది.

## IV సృజనాత్మకత

బడిలో మీ టీచరువలె అభినయం చేసి చూపండి.



SCERT TELANGANA



# 23. ఝషం (ఘ, ఝ, ఋ, ష, ౖ)



ఋషులు తపస్సు చేశారు
దేవుని కృపను పొందారు
మేఘాలు కమ్ముకు వచ్చాయి
వానలు మెండుగ కురిశాయి
వాగులు, వంకలు పొంగాయి
చెరువులు అలుగులు దుంకాయి

రైతు పొలముకు వచ్చాడు
కృషితో పంటలు పండించాడు
జాలరి చెరువుకు వచ్చాడు
ఝషాలనెన్నో పట్టాడు
పంటలు, ఝషములు అంగట్లో అమ్మి
డబ్బులు సంపాదించారు.

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి



అ) గేయం పాడండి. అభినయించండి.

ఆ) పాఠం బొమ్మలో ఏమేం ఉన్నాయి? ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.

ఇ) జాలరి చేపలను సంతలో అమ్మాడు కదా! అంగట్లో ఇంకా ఏమేం అమ్ముతారు?

ఈ) వానలు బాగా పడితే ఏమైతుంది?



# II చదువండి



అ) పాఠంలో 'లు' అక్షరం చివరగా ఉన్న పదాలు చదువండి. వాటికి '◯' చుట్టండి.

ఆ) "చేపలను పట్టాడు". అని అర్థంవచ్చే పదాల కింద పాఠంలో గీత గీయండి..

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదువండి. అక్షరాలు గుర్తించండి.









| మృగము | మేఘం | ఝషం | ఋషి |
|---|---|---|---|
| మృ గ ము | మే ఘం | ఝ షం | ఋ షి |

SCERT TELANGANA

ఈ) కింది పదాలు గబగబా చదువండి. గబగబా చదివితే ☆☆☆లలో, మామూలుగా చదివితే ☆☆లలో నెమ్మదిగా చదివితే ☆లో రంగును నింపండి.

| | | | |
|---|---|---|---|
| శృతి | మేఘం | ఋషి | కషాయం |
| జాగృతి | మాఘం | ఋతువు | కాషాయం |
| గృహం | ఝషం | ఉష | ఘంటారావం |
| బృందం | ఝరి | షికారు | ఝంఝామారుతం |

☆ ☆ ☆

ఉ) కింది పదాలు చదువండి. గడిలో ఉన్న అక్షరాన్ని, గుణింతాన్ని పదాలలో గుర్తించి సున్నా చుట్టండి.

ఘటం, సంఘం, ఘనం, మేఘం — ఘ

దయ, ఝషం, ఝరి, జగడం — ఝ

నృపతి, మృతి, వృషభం, శృంగం — ృ

ఔషధం, కోపం, ఉష, జపం, మేషం, వేషం — ష

బుడగ, ఋతువు, పుడక, ఋషి, ఋణం — ఋ

ఊ) కింది బొమ్మల ఆధారంగా వాక్యాలు చదువండి. రాయండి.

1. నృపతి అంటే  నృపతి అంటే రాజు

2. ఝషం అంటే  ..........

3. మృగము అంటే  ..........

4. ఘటం అంటే  ..........

5. ఋషి అంటే  ..........

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఎ) కింది వాక్యాలు చదివి ఖాళీల్లో సరైన పదం రాయండి.

1. .......................... అనేది ఒక నెల (మాఘం, మేఘం)

2. .......................... అనేది ఒక జంతువు (మేషం, వేషం)

3. .......................... అంటే చేప (ఝషం, ఝరి)

4. .......................... అంటే గుండె (హృదయం, గృహం)

5. .......................... ఒక బాలిక పేరు (మృదుల, మృదువు)

ఏ) కింది వాక్యాలు చదువండి. సొంత మాటల్లో చెప్పండి. తరువాత ఏం జరిగి ఉంటుందో చెప్పండి. వాక్యాలలోని ఘ, ఝ, ఋ, ష అక్షరాలున్న పదాల కింద గీత గీయండి.

ఒక రోజు ఉష, రఘు బడికి బయలుదేరారు.

ఇంతలో మేఘాలు ముసిరాయి.

గొడుగు తీసుకొని బయలుదేరారు.

ఈదురు గాలులు వీచాయి.

గాలికి గొడుగు ఎగిరిపోయింది.

## III రాయండి



అ) ష, ఘ, ఝ అక్షరాలకు గుణింతాలు చేర్చి గళ్ళల్లో రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ష | షా | షి | | | | | | | | | | | |
| ఘ | | | | | | | | | | | | | |
| ఝ | | | | | | | | | | | | | |

SCERT TELANGANA

ఆ) కింది వాక్యాలు పూరించండి.

1. వానలు కురిపించేవి ......................... .

2. మేకలు తినేవి ......................... .

3. నీటిలో ఉండేవి ......................... .

4. కింద పడితే పగిలిపోయేవి ......................... .

5. వానలు పడితే పారేవి ......................... .

# IV సృజనాత్మకత

కింది బొమ్మ చూడండి. బొమ్మలో మీకు తెలిసిన పదాలు రాయండి. కథ ఊహించి చెప్పండి.



..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# 24. రథం (థ, ధ, ఫ, భ)

రంగాపురం ఊరిలో రామాలయం ఉన్నది. శ్రీరామనవమి పండుగ వచ్చింది. రాముని ఊరేగింపు కోసం రథాన్ని అలంకరించారు. రాముడిని, సీతను రథం మీద ఉంచారు. సీతారాములకు పూలమాల వేశారు. గంధం పూశారు. రకరకాల ఫలాలు నివేదన చేశారు. ఊరిలోని వారందరు వచ్చారు. భక్తితో భజనలు చేశారు. రాముని రథాన్ని ఊరంతా ఊరేగించారు.



# I వినండి - మాట్లాడండి



అ) పాఠం బొమ్మలో ఏమేం ఉన్నాయి?
ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?



ఆ) మీరు చూసిన గుడి గురించి చెప్పండి.

ఇ) ఫలం అంటే పండు. మీ ఊరిలో దొరికే పండ్ల పేర్లు చెప్పండి.

ఈ) మీ ఊరిలో ఊరేగింపులు ఎప్పుడెప్పుడు చేస్తారు?

# II చదువండి



అ) కింది వాక్యాలు, పదాలు చదువండి. పాఠంలో అవి ఎక్కడున్నవో చూడండి. వాటికింద గీత గీయండి.

1. రథాన్ని అలంకరించారు.
2. రంగాపురం ఊరిలో రామాలయం ఉన్నది.
3. గంధం పూశారు.
4. భక్తి, భజనలు, రంగాపురం

ఆ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లో థ, ధ, ఫ, భ అక్షరాలున్న పదాలు గుర్తించండి. '◯' చుట్టండి.



దేవుణ్ణి రథంమీద ఊరేగించారు.



భజన చేశారు.



పళ్ళెంలో సీతాఫలాలు ఉన్నవి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదువండి. అక్షరాలు గుర్తించండి. ఆ అక్షరాలు వర్ణమాలలో గుర్తించండి.






| రథం | |
|---|---|
| ర | థం |

| ధనం | |
|---|---|
| ధ | నం |

| సీతాఫలం | | | |
|---|---|---|---|
| సీ | తా | ఫ | లం |

| భజన | | |
|---|---|---|
| భ | జ | న |

ఈ) 'థ' గుణింతం చదువండి. ధ, ఫ, భ గుణింతాలు రాయండి. చదువండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| థ | థా | థి | థీ | థు | థూ | థృ | థె | థే | థై | థొ | థో | థౌ | థం |
| ధ | | | | | | | | | | | | | |
| ఫ | | | | | | | | | | | | | |
| భ | | | | | | | | | | | | | |

ఉ) కింది వాక్యాలు తప్పులు లేకుండా గబగబా చదువండి. ఎవరెవరు ఏం చేస్తరో చెప్పండి.



1. భవాని రెండో తరగతి చదువుతున్నది.
2. రాధ కూడా రెండో తరగతి చదువుతున్నది.
3. భీముడు సీతాఫలం తింటాడు.
4. రాధ జామపండు తింటున్నది.
5. రాధ, భవాని రోజూ ఆటలు ఆడుతారు. కథలు వింటారు.



SCERT TELANGANA

# III రాయండి



అ) కింది పేర్లు చదువండి. అమ్మాయిల, అబ్బాయిల పేర్లు వేరుచేసి రాయండి.

మధు, సారథి, మైథిలి, శాంభవి, సురేఖ, రాధ, వసుంధర, శోభ, భగవాను, భగవంతరావు, సుధ, భవాని, ఖలీలు, ఖాజా, భారతి, ఫణికుమార్, దాశరథి.

| అమ్మాయిలు | అబ్బాయిలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి. వాక్యాలు చెప్పండి.

| | | | |
|---|---|---|---|
| ధ | ప | స | క |
| న | ఠ | ధ | భ |
| ర | ఫ | బ | ల |
| శ | ఖ | గ | ం |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# IV సృజనాత్మకత

కింది బొమ్మను చూడండి. వాక్యాలు రాయండి.



ఉదా:- నాగలి ఉన్నది.

.................................... ఉన్నది.

.................................................

.................................................

.................................................

.................................................

.................................................

.................................................



SCERT TELANGANA

## చీమ - పడవ





1

ఒకరోజు రవి బడికి పోతున్నాడు.

2

కాలువలో ఒక చీమ మునిగిపోవడం చూశాడు.





3

వెంటనే ఒక కాగితం పడవ చేసి నీటిలో వదిలాడు.

4



చీమ పడవ ఎక్కి కూర్చుంది.



5

రవి పడవను ఒడ్డు మీద పెట్టాడు.

6

చీమ పడవ దిగి ఆనందంగా పోయింది.



SCERT TELANGANA

# 25. పొడుపు కథలు (క్ష)



ఎండకు ఎండిన చీర
వానకు తడిసిన చీర
ఆకాశంలో ఆరేసిన
రంగుల రంగుల చీర
ఏమిటది? ఏమిటది?
(ఇంద్ర ధనుస్సు)



అందచందాల వాడు
ఆకాశంలో ఉంటాడు
రోజుకో ఆకారం
చివరికేమో మాయం
ఎవరాయన? ఎవరాయన?
(చందమామ)



ఆకాశంలో అరవై అర్రలు
అర్రకొక సిపాయి. సిపాయికొక
తుపాకి ఏమిటది? ఏమిటది?
(తేనె తుట్టె)



పైనొక పలక
కిందొక పలక
పలకల నడుమ
మెలికల గిలక
ఏమిటది? ఏమిటది?
(నాలుక)




చేతితో చల్లుతారు
నోటితో ఏరుతారు
ఏమిటవి? ఏమిటవి?
(అక్షరాలు)



రాజావారి తోటలో రోజాపూలు
చూసేవారే కానీ కోసేవారు లేరు
ఏమిటవి? ఏమిటవి?
(నక్షత్రాలు)

SCERT TELANGANA

# I వినండి - మాట్లాడండి

అ) ఒకరు పొడుపు కథలు అడగాలి. ఇంకొకరు దానికి విడుపులు చెప్పాలి.

# II చదువండి

అ) కింది బొమ్మలు చూసి వాక్యాలు చదువండి.



పక్షులు ఎగురుతున్నాయి.



పాప అక్షరాలు రాస్తున్నది.



రక్షాబంధనము అనగా రాఖీ కట్టడం.

ఆ) కింది పదాలు చదువండి. వాటిలో 'క్ష' అక్షరానికి '◯' చుట్టండి. 'క్ష' అక్షరాన్ని వర్ణమాలలో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| పరీక్ష | పక్షము | పక్షులు | అక్షరం |
| రక్షణ | శిక్ష | సమక్షం | మోక్షం |
| తక్షణం | క్షణం | లక్షణం | విలక్షణం |
| లక్ష | పరోక్షం | గవాక్షం | రక్షాబంధనము |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఇ) కింది వర్ణమాల చూడండి. వర్ణమాలలోని ఏ ఏ అక్షరాలు ఈ పాఠంలో ఉన్నవో చూసి వాటికి ‘◯’ చుట్టండి. వర్ణమాలలోని అక్షరాలతో పదాలు తయారుచేసి చెప్పండి.

## వర్ణమాల

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | | |
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

SCERT TELANGANA

# III రాయండి

అ) పాఠం చదువండి. పాఠంలోని గుణింతాక్షరాలను కింది గళ్ళల్లో రాయండి. మిగతా గళ్ళను కూడా నింపండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం | ః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | అం | అః |
| క | కా | కి | కీ | కు | కూ | కృ | కె | కే | కై | కొ | కో | కౌ | కం | కః |
| గ | | గి | | | | | | | | | | | | |
| చ | | | | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | | | | |
| ట | | | | | | | | | | | | | | |
| డ | | | | డు | | | | | | | | | | |
| ణ | | | | | | | | | | | | | | |
| త | | | | | | | | | | | | | | |
| ద | | ది | | | | | | | | దొ | | | | |
| న | | | | | | | | | | | నో | | | |
| ప | | | | | | | | | పై | | | | | |
| బ | | | | | | | | | | | | | | |
| మ | | మి | | | | | మె | | | | | | | |
| య | | | | | | | | | | | | | | |
| ర | | | | | | | | | | | | | | |
| ల | | లి | | | | | | | | | | | | |
| వ | | | | | | | | | | | | | | |
| శ | | | | | | | | | | | | | | |
| ష | | | | | | | | | | | | | | |
| స | | | | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | | | | |
| ళ | | | | | | | | | | | | | | |
| క్ష | | | | | | | | | | | | | | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

(ఆ) కింది పట్టికలో మీకు తెలిసిన జంతువుల, పూల పేర్లు రాయండి.

| జంతువులు | పూలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

పై పదాలలోని అక్షరాలు గుణింతాల పట్టికలో ఎక్కడ ఉన్నవో చూపండి.

(ఇ) కింది గళ్ళలోని అక్షరాల ఆధారంగా పది పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| మే | పా | ను | మూ |
| గో | డ | కీ | లు |
| తో | మె | ట | క |
| పి | రై | ల | కం |

1. ____________
2. ____________
3. ____________
4. ____________
5. ____________
6. ____________
7. ____________
8. ____________
9. ____________
10. ____________

(ఈ) కింది పదాలు చదవండి. గుణింత క్రమంలో రాయండి.

(అ) తేలు తొండ తౌడు తైలం తోలు తెలుగు

1. ........ 2. ........ 3. ........ 4. ........ 5. ........ 6. ........

(ఆ) పీట పడగ పూస పాట పురుగు పిలక

1. ........ 2. ........ 3. ........ 4. ........ 5. ........ 6. ........

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



SCERT TELANGANA

(ఉ) మీ స్నేహితుల పేర్లు ఐదు రాయండి.

1. .......... 2. .......... 3. .......... 4. .......... 5. ..........

(ఊ) కూరగాయల పేర్లు, పండ్ల పేర్లు రాయండి.

1. .......... 2. .......... 3. .......... 4. .......... 5. ..........

6. .......... 7. .......... 8. .......... 9. .......... 10. ..........

## IV సృజనాత్మకత

వర్ణమాల క్రమంలో అక్షరాలు కలుపండి. ఏర్పడిన జంతువు పేరు చెప్పండి. దాని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.



.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

SCERT TELANGANA